బీజేపీ అధ్యక్ష పదవి నుంచి

## తప్పుకున్న అన్నామలై

తమిళనాడులో చాలా మంది సమర్థులున్నారని వ్యాఖ్య



2

కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ ఆదివారం 6 ఏప్రిల్ 2025
సంపుటి: 14, సంచిక: 364 పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam



జగ్జీవన్ రామ్‌కు

## సీఎం రేవంత్ నివాళి

2

## ప్రధాని మోడీని మిత్ర భూషణ్‌తో సత్కరించిన శ్రీలంక



**శ్రీలంక అత్యున్నత పురస్కారం అందజేసిన అధ్యక్షులు అనురకుమార డిసనాయక**

న్యూఢిల్లీ ఏప్రిల్ 5 (నిఘా న్యూస్): శ్రీలంక అత్యున్నత పురస్కారం మిత్ర విభూషణ్‌ను ప్రధాని మోదీ అందుకున్నారు. ఆ దేశ అధ్యక్షుడు అనుర కుమార డిసనాయక. ఆ అవార్డుతో శనివారం మోదీని సన్మానించారు. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో మోదీ కీలక పాత్ర పోషించినట్లు శ్రీలంక అధ్యక్షుడు తెలిపారు. శ్రీలంకలో అత్యున్నత పౌర పురస్కారం అయిన మిత్ర విభూషణ్ ..మిగతా 2లో

## భద్రాద్రిలో రామయ్య కళ్యాణానికి సర్వం సిద్ధం

**ప్రతి ఇల్లు, వీధి, వాడ శ్రీరామ నామ స్మరణతో ప్రతిధ్వనిస్తాయి**

**సర్వాంగ సుందరంగా శ్రీ రామ నవమి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు**

**పట్టు వస్త్రాలు సమర్పించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



భద్రాచలం ఏప్రిల్ 5(నిఘా న్యూస్): శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా నేటి ఆదివారం భద్రాద్రిలో శ్రీరామనవమి వేడుకలకు సర్వం సిద్ధం అయ్యింది. ఇక్కడ ఆదివారం జరిగే కళ్యాణోత్సవానికి ప్రముఖులు హాజరవుతన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రం భద్రాచలం రాముల వారి ఆలయంలో వసంత పక్ష ప్రయుక్త శ్రీ రామ నవమి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. గురువారం గరుడ ధ్వజ పట లేఖనం కార్యక్రమంతో ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు గరుడ ధ్వజ పటావిష్కరణ చేసారు. అనంతరం గరుడ ధ్వజాధివాసం కార్యక్రమాలు నిర్వహించారు. అత్యంత పవిత్రమైన వస్త్రంపై ధ్వజపటాన్ని లిఖిస్తారు. దానికి ..మిగతా 2లో

## సమాజాన్ని తప్పుదోవ పట్టించిన...

# ఫేక్ వీడియోలు

**వాస్తవాలు వెల్లడించే లోగా జాతీయ స్థాయిలో సోషల్ మీడియాలో అబద్ధాలు వైరల్**



**గచ్చిబౌలిలో ఉన్న భూముల్లో గత 25 ఏండ్లుగా ఐఎస్‌బీతో పాటు గచ్చిబౌలి స్టేడియం, ఐఐఐటీ, ప్రైవేటు బిల్డింగ్‌లు, రెసిడెన్షియల్ అపార్టుమెంట్లు, హైదరాబాద్ యూనివర్సిటీని నిర్మించారు**

హైదరాబాద్ ఏప్రిల్ 5(నిఘా న్యూస్): హైదరాబాద్ యూనివర్సిటీ భూములను లాక్కున్నట్లుగా సోషల్ మీడియా నెట్ వర్క్ కృత్రిమంగా వివాదం సృష్టించటం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. కంచె గచ్చిబౌలి భూములకు సంబంధించి కోర్టులో ఉన్న కేసులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొంగులేటి, సీఎస్ శాంతికుమారి, డీజీపీ జితేందర్, టీ-జీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, అటవీ శాఖ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కంచె గచ్చిబౌలిలోని సర్వే నెంబర్ 25లో ఉన్న భూముల్లో గత 25 ఏండ్లుగా ఎన్నో ప్రాజెక్టులు నిర్మించారు. ఐఎస్‌బీ తో పాటు గచ్చిబౌలి స్టేడియం, ఐఐఐటీ-, ప్రైవేటు బిల్డింగ్‌లు, రెసిడెన్షియల్ అపార్టుమెంట్లు, హైదరాబాద్ యూనివర్సిటీ బిల్డింగ్ లని నిర్మించారు. వాటిని నిర్మించే టప్పుడు ఎలాంటి వివాదాలు, ఆందోళనలు జరగలేదని అధికారులు ముఖ్యమంత్రికి దృష్టికి తీసుకు వచ్చారు. అప్పుడు వన్యప్రాణుల సంరక్షణ, పర్యావరణ విధ్వంసం లాంటి వివాదాలు కూడా లేవన్నారు. అలాంటప్పుడు అదే సర్వే నెంబర్లోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని అభివృద్ధి చేసేటప్పుడు ఎందుకు వివాదాస్పదమైందని సమావేశంలో చర్చ జరిగింది. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఉన్నవి లేనట్లు, లేనివి ఉన్నట్లుగా వీడియోలు, ఫొటోలు సృష్టించి కొందరు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయటంతో ఈ వివాదం జాతీయ స్థాయిలో చర్చకు దారి తీసిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వాస్తవాలు వెల్లడిరచే లోగా అబద్ధాలు సోషల్ మీడియాలో జాతీయ ..మిగతా 2లో



## మజ్లీస్ పార్టీకి బానిసలైన

# కాంగ్రెస్ బీఆర్ఎస్

**అభివృద్ధిని కాంక్షించే వారు బీజేపీకి ఓటేయ్యండి**

**ఈసారి ఎంఐఎం కోటలు బద్దలు కొడతాం**

**బీజేపీలో విభేదాలు సహజమే అన్న మంత్రి**

**కేంద్ర మంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు కిషన్‌రెడ్డి**

హైదరాబాద్ ఏప్రిల్ 5(నిఘా న్యూస్): తమకు సంఖ్యా బలం లేదని అందరూ అంటున్నారని.. కానీ అభివృద్ధిని కాంక్షిచే వారు బీజేపీకే ఓటు వేయబోతున్నారని బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పారు. శనివారం కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఇక అధికారంలో ఎవరు ఉన్నా మజ్లిస్‌కు హైదరాబాద్ రాసి ఇవ్వడం అలవాటుగా మారిందన్నారు. అందులో భాగంగానే ఈసారి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారంలో ఎవరు ఉంటే వాళ్లతో అంటకాగి హైదరాబాద్‌ను దోచుకోవడం ఎంఐఎంకు పరిపాటి అయిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసారి ఎంఐఎం కోటలు బద్దలు కొడతామని స్పష్టం చేశారు. సంఖ్యాబలం ఉంటే బీజేపీనే గెలిచేదని.. సంఖ్యా బలం లేదు కాబట్టే ఓటింగ్ జరుగుతోందన్నారు. ఈ ఎన్నికల్లో 120 మంది ఓటర్లు ..మిగతా 2లో

పెట్టుబడుల వేటలో...

## జపాన్ వెళ్లనున్న రేవంత్

**ఒకాసా ఎక్స్‌పో 2025కు రేవంత్ హాజరు**

**15 నుంచి సీఎం రేవంత్ బృందం పర్యటన ఖరారు**



హైదరాబాద్ ఏప్రిల్ 5(నిఘా న్యూస్): రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు రప్పించడమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి మరోమారు విదేశీ పర్యటనకు వెళుతున్నారు. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి జపాన్ టూర్ షెడ్యూల్ దాదాపు ఖరారయ్యింది. ఏప్రిల్ 15వ తేదీ నుంచి ..మిగతా 2లో

## తెలివితేటలతో పనిచేస్తే..

# కష్టపడాల్సిన అవసరం లేదు

**విధ్వంసాన్ని బహుమతిగా ఇచ్చిన వైసీపీ**

**మంచి చేసే నాయకుడితోనే రాష్ట్రం అభివృద్ధి**

**రాష్ట్ర అభివృద్ధికి కొత్త ఆలోచనలు చేస్తున్నాం**

**ముప్పాళ్లలో బంగారు కుటుంబాలతో బాబు ముఖాముఖి**





2

బంగారు కుటుంబానికి...

## చాయి అందించిన బాబు

**వారింట్లో వారికే స్వయంగా టీ సరఫరా**



పర్యావరణాన్ని కాపాడటమే

## కాంగ్రెస్ నినాదం

**మంత్రుల బృందంతో కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి సమీక్ష**

2

తెలంగాణ ప్రజలకు

# పాలు ఏవో... నీళ్లు ఏవో తెలిసింది



**ఇక మనమేంటో కూడా తెలిసింది**

**ఏం కోల్పోయామో కూడా తెలిసింది**

**తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కీలక ప్రకటన**

హైదరాబాద్ ఏప్రిల్ 5(నిఘా న్యూస్): రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పై బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ వ్యాఖ్యలు చేశారు. శనివారం ఎర్రవెల్లిలోని ఫామ్ హౌజ్ వేదికగా ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, మహబూబ్ నగర్ జిల్లాల నేతలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నాయకులకు కీలక సూచనలు ..మిగతా 2లో

హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్త...

# సమాచార కమిషన్‌ల ఎంపిక

**సీఎం రేవంత్ అధ్యక్షతన కీలక భేటీ**

**విపక్ష నేత కేసీఆర్ గైర్హాజరు**

2



## జగ్జీవన్ రామ్‌కు సీఎం రేవంత్ నివాళి

హైదరాబాద్ ఏప్రిల్ 5(నిఘా న్యూస్): మాజీ ఉప ప్రధాన మంత్రి డా.బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకొని సీఎం రేవంత్ తదితరులు ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. బషీర్ బాగ్ లోని ఆయన విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళు లర్పించారు. అలాగే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, మాజీ ఎంపీలు వి .హనుమంతరావు, అంజన్ కుమార్ యాదవ్ తదితరులు కూడా నివాళి అర్పించారు.

## బంగారు కుటుంబానికి... చాయి అందించిన బాబు

అమరావతి ఏప్రిల్ 5(నిఘా న్యూస్): ఓసామాన్యుడి ఇంటికవి వెళ్లి వారిని పరామర్శించిన సీఎం చంద్రబాబు. వారింట్లో వారికే చాయ్ అందించారు. తానే స్వయంగా ప్లేట్లో పెట్టుకుని కుటుంబ సభ్యులకు స్వయంగా అందించారు. ఈ సంఘటనతో వారంతా ఆశ్చర్యానికి గురయ్యారు. పేదలకు సేవ చేస్తూ వారికి అన్నివేళలా అందుబాటులో ఉంటానని సీఎం చంద్రబాబు మరోసారి చాటిచెప్పారు. ఎన్టీఆర్ జిల్లా ముప్పాళ్లలో చంద్రబాబు శనివారం పర్యటించారు. అక్కడ నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొని నివాళి అర్పించారు. పీ-4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలతో సీఎం మాట్లాడారు. ఓ సామాన్యుడి ఇంటికి వెళ్లిన సీఎం. కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు. అందరికీ స్వయంగా కాఫీలు అందించారు. వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. చిన్నారులతో సరదాగా మాట్లాడారు. సీఎం చంద్రబాబు చొరవకు ఆ కుటుంబసభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

## తెలంగాణ ప్రజలకు పాలు ఏవో... నీళ్లు ఏవో తెలిసింది

మొదటి పేజీ తరువాయి...

చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలు ఉద్యమపార్టీ అయిన బీఆర్ఎస్ కే తెలుసు అని అన్నారు. తెలంగాణ ప్రజలు ఏం కోల్పోయారో అర్థం చేసుకున్నారని అభిప్రాయపడ్డారు. చిత్తశుద్ధి ఏంటో ప్రజలకు అర్థం అయిందని అన్నారు. తెలంగాణ ప్రజలకు పాలేవో.. నీళ్లు ఏవో తెలిసిందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సాగు, తాగునీరు, విద్యుత్ రంగాలలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. రజతోత్సవ సభకు లక్షలాదిగా తరలివస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలో జిల్లా పార్టీ ఆఫీసుల్లో శిక్షణా తరగతులు నిర్వహించబోతున్నట్లు కేసీఆర్ ప్రకటించారు. ఈనెల 27న వరంగల్ లో బీఆర్ఎస్ రజతోత్సవ సభ నిర్వహించబోతున్న విషయం తెలిసిందే. కేసీఆర్, హరీశ్ రావు, పిలుపు మేరకు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు వరంగల్ లో నిర్వహించే పార్టీ రజతోత్సవ సభ స్థలిని పరిశీలించారు.

## పర్యావరణాన్ని కాపాడటమే కాంగ్రెస్ నినాదం

### మంత్రుల బృందంతో కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి సమీక్ష

హైదరాబాద్ ఏప్రిల్ 5 (నిఘా న్యూస్): పర్యావరణాన్ని కాపాడటానికి కాంగ్రెస్ పోరాటం చేస్తోందని తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ అన్నారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం తీవ్ర చర్చనీయాంశ మైన నేపథ్యంలో ఆమె స్పందించారు. ఈ వ్యవహారంపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ కమిటీతో అన్ని అంశాలు చర్చిస్తున్నట్లు చెప్పారు. ఏకపక్షంగా అందరివాదనలు వింటాం. ఏం చేయాలో తర్వాత నిర్ణయిస్తాం. ఎవరికీ నష్టం జరగకుండా వివాదం పరిష్కరించాలనేది మా ఆలోచన. విద్యార్థుల లేఖలపై సమాచారం సేకరిస్తాం. ప్రతిపక్షాల ఆరోపణలపై వాస్తవాలను ప్రజలకు వివరిస్తాం%జ%అని మీనాక్షి నటరాజన్ తెలిపారు.

## హెచ్‌ఆర్సీ, లోకాయుక్త... సమాచార కమిషన్‌ల ఎంపిక

### సీఎం రేవంత్ అధ్యక్షతన కీలక భేటీ

### విపక్ష నేత కెసిఆర్ గైర్హాజరు

హైదరాబాద్ ఏప్రిల్ 5(నిఘా న్యూస్): హెచ్‌ఆర్సీ, లోకాయుక్త, సమాచార కమిషన్ సెలెక్షన్ కమిటీ శనివారం సమావేశమైంది. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశంలో కమిషన్ల నియామకంపై చర్చించారు. ప్రతిపక్షనేతగా ఉన్న మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాత్రం సమావేశానికి దుమ్మాకొట్టారు. చర్చించి ప్రతిపాదించిన పేర్లను రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు తెలంగాణ ప్రభుత్వం పంపనుంది. ఇక ప్రధాన సమాచార కమిషనర్ రేసులో సీఎస్ శాంతి కుమారి ఉన్నట్లు తెలుస్తోంది. అందుకోసం సీఎస్‌గా శాంతి కుమారి రాజీనామా చేస్తారని సచివాలయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో హెచ్ఆర్సీ, లోకాయుక్త, సమాచార కమిషన్‌లు అత్యంత కీలకమైన కమిషన్‌లు. హెచ్‌ఆర్సీలో చైర్మన్, ముగ్గురు కమిషన్ సభ్యుల స్థానాలు ప్రస్తుతం ఖాళీగా ఉన్నాయి. అలాగే సమాచార కమిషన్‌కు సంబంధించి కమిషన్ చైర్మన్, ఐదుగురు కమిషనర్ల స్థానాలు కొంతకాలంగా పెండిరగ్‌లో ఉన్నాయి. దాంతో పాటు లోకాయుక్త, ఉప లోకాయుక్త కూడా ఖాళీగా ఉన్నాయి. వీటన్నింటి భర్తీపై తెలంగాణ రాష్ట్ర సర్కార్ దృష్టి సారించింది. ఆ మూడు కమిషన్‌ల భర్తీ కోసం కసరత్తు మొదలుపెట్టింది. అందులో భాగంగా శనివారం సెలెక్షన్ కమిటీ సమావేశాన్ని సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించారు. ఈ మూడిరటికి సెలక్షన్ కమిటీలో ముఖ్యమంత్రి చైర్మన్‌గా ఉండటంతో పాటు పలువురు సభ్యులు ఉంటారు. ఈ మూడు కమిటీలో ముఖ్యమంత్రితో పాటు ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ సభ్యులుగా ఉంటారు. ఈ సెలక్షన్ కమిటీ సమావేశానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రావాల్సిందిగా ఆహ్వానం పంపారు. కానీ సెలక్షన్ కమిటీలో సభ్యులుగా ఉన్న ప్రధాన ప్రతిపక్ష నేత ఈ సమావేశానికి గైర్హాజరయ్యారు. అయినప్పటికీ ఈ సమావేశం కొనసాగుతోంది. ఇప్పటికే రెండు సెలక్షన్ కమిటీ- సమావేశాలు ముగిశాయి. హెచ్‌ఆర్సీ, లోకాయుక్తకు సంబంధించిన సెలక్షన్ కమిటీ సమావేశం ముగిసింది. ప్రస్తుతం సమాచార కమిషన్‌కు సంబంధించిన సెలక్షన్ కమిటీ సమావేశం కొనసాగుతోంది. ఈ సమావేశంలో ఎవరెవరిని కమిషన్ చైర్మన్‌లుగా నియమించాలి, అలాగే సభ్యులుగా ఎవరిని నియమించాలనే దానిపై చర్చ జరుగుతోంది. ఈ సమావేశంలో నిర్ణయాల మేరకు ప్రతిపాదనలను గవర్నర్‌కు పంపనున్నారు. ఆ ప్రతిపాదనల మేరకు గవర్నర్ వారిని నియమిస్తారు. కాగా ప్రధాన సమాచార కమిషనర్ రేసులో సీఎస్ శాంతి కుమారి ఉన్నట్లు విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. అందుకోసం సీఎస్ పదవికి రాజీనామా చేస్తారనే ఓ చర్చ కూడా నడుస్తోంది. ఈ సమాశంలో దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# సమాజాన్ని తప్పుదోవ పట్టించిన ఫేక్ వీడియోలు

మొదటి పేజీ తరువాయి...

స్థాయిలో వైరల్ కావటం ప్రభుత్వానికి సవాలుగా మారిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఏకంగా నెమళ్లు ఏడ్చినట్లుగా ఆడియోలు, బుల్డోజర్లకు జింకలు గాయపడి పరుగులు తీస్తున్నట్లుగా ఫేక్ ఫొటోలు, వీడియోలు తయారు చేశారని పోలీసు అధికారులు సీఎంకు వివరించారు. వివిధ రంగాల్లో పేరొందిన ప్రముఖులు కూడా వాటినే నిజమని నమ్మి సోషల్ మీడియాలో పోస్టులు, వీడియోలు పెట్టడంతో అబద్ధాలకు ఆజ్యం పోసినట్లయిందని అన్నారు. ఏకంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్ ఫ్ల్యూయెన్సర్ ధ్రువ్ రాఠీ, సినీ ప్రముఖులు జాన్ అబ్రహం, దియా మీర్జా, రవీనా ఠండన్ లాంటి వాళ్లందరూ ఏఐ ద్వారా సృష్టించిన ఫేక్ ఫొటోలు, వీడియోల పోస్టు చేసి సమాజానికి తప్పుడు సందేశం చేరవేశారని సమావేశంలో చర్చ జరిగింది. ఈ భూములపై మొట్ట మొదటగా ఫేక్ వీడియో పోస్ట్ చేసిన జర్నలిస్ట్ సుమిత్ జా కొద్ది సేపట్లోనే తన పోస్టును తొలిగించి క్షమాపణలు చెప్పారని, కానీ మిగతా ప్రముఖులెవరూ ఈ నిజాన్ని గుర్తించకుండా అదే ఫేక్ వీడియో ప్రచారం చేశారని



అధికారులు అభిప్రాయపడ్డారు. కంచె గచ్చిబౌలిలో ఏఐ సృష్టించిన వివాదం ప్రజాస్వామ్య వ్యవస్థలకే పెను సవాలు విసిరిందని ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఇదే తీరుగా ఇండో పాక్, ఇండో చైనా సరిహద్దుల్లాంటి వివాదాలు, ఘర్షణలకు దారితీసే సున్నితమైన అంశాల్లో ఏఐతో ఫేక్ కంటెంట్ సృష్టిస్తే భవిష్యత్తుల్లో యుద్ధాలు జరిగే ప్రమాదముంటుందని చర్చ జరిగింది. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా తయారు చేసే ఫేక్ వీడియోలు, ఫొటోలు కరోనా వైరస్ ను మించిన మహమ్మారిలాంటి వని ఈ సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. సమాజాన్ని తప్పుదోవ పట్టించే ఏఐ ఫేక్ కంటెంట్ తయారీపై విచారణకు ఆదేశించేలా రాష్ట్ర ప్రభుత్వం తరఫున కోర్టుకు విజ్ఞప్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్రంలో సైబర్ క్రైమ్ విభాగాన్ని బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఏఐ ఫేక్ కంటెంట్ ను పసిగట్టేలా అవసరమైన అధునాతన ఫోరెన్సిక్ హార్డ్ వేర్, సాఫ్ట్ వేర్ టూల్స్ ను సమకూర్చుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.వివాదాస్పదమైన హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి భూముల కేసులపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం తదుపరి కార్యాచరణపై అధికారులను ఆదేశించారు. చెట్లను నరికి వేయడంతో అక్కడి వన్యప్రాణులు చెల్లాచెదురయ్యాయంటూ కొందరు ఏఐ వీడియోలు సృష్టించడాన్ని సీఎం తీవ్రంగా పరిగణించారు. దీనిపై విచారణకు ఆదేశించేలా కోర్టును కోరాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఏఐ ఫేక్ కంటెంట్‌ను పసిగట్టే ఫోరెన్సిక్, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్‌టూల్స్‌ను సమకూర్చుకోవాలన్నారు.



## మజ్లీస్ పార్టీకి బానిసలైన కాంగ్రెస్ బీఆర్ఎస్

మొదటి పేజీ తరువాయి...

ఆచితూచి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. మజ్లిస్ పార్టీని పెంచి పోషిస్తున్నాయని ఆరోపించారు. మజ్లిస్ పార్టీ కనుసైగలో ఈ రెండు పార్టీలు నడుస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు రెండూ కూడా ఎంఐఎం పార్టీ అడుగులకు మడుగులు ఒత్తుతూ పెంచి పోషిస్తున్నాయన్నారు. మజ్లిస్‌కు ఓటేస్తే ప్రజలెవరూ కూడా క్షమించరని అన్నారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలపై ప్రజల్లో వ్యతిరేకత ఉందన్నారు. ఈసారి కచ్చితంగా హైదరాబాద్ నగరంలో బీజేపీ జెండా ఎగురవేస్తామని మేయర్ పీఠం మీద కూర్చోబోయేది భారతీయ జనతా పార్టీనే అని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ లోకల్ బాడీ ఎన్నికలకు, జీహెచ్ఎంసీ ఎన్ని కలకు సంబంధం లేదని అన్నారు. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా దేశంలో ప్రజల మధ్య చిచ్చుపెట్టే విధంగా, హిందువులకు, హిందూ దేవుళ్లకు వ్యతిరేకంగా ఉపన్యాసాలు ఇచ్చే పార్టీ మజ్లిస్ పార్టీ అంటూ మండిపడ్డారు. గతంలో హైదరాబాద్‌లో అనేక సార్లు మతకలహాలు ప్రేరిపించిందన్నారు. అలాంటి మజ్లిస్ పార్టీ అభ్యర్థిని ఏకగ్రీవం చేసేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీ చేయకుండా ఉండటం రాజకీయ కుట్రే అని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ కూడా ఎంఐఎంకు బానిసత్వంతో ఉండే పార్టీలని వ్యాఖ్యలు చేశారు. ప్రజల ఆకాంక్షలను గౌరవించి మజ్లిస్ పార్టీని ఓడించాలని, బీజేపీ అభ్యర్థిని గెలిపించాల్సిందిగా ఓటర్లను కోరారు. పార్టీలో అంతర్గత విబేధాలు ఉండటం సహజమని చెప్పుకొచ్చారు. అలాంటివి ఏవైనా ఉంటే పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## బీజేపీ అధ్యక్ష పదవి నుంచి తప్పుకున్న అన్నామలై

### తమిళనాడులో చాలామంది సమర్థులున్నారని వ్యాఖ్య

చెన్నై, ఏప్రిల్ 5(నిఘా న్యూస్): తమిళనాడు బీజేపీ అధ్యక్ష పదవి నుంచి తప్పుకుంటునట్టు అన్నామల్కై ప్రకటన చేశారు. మరోసారి తాను అధ్యక్ష పదవి రేసులో ఉ ండబోనని ప్రకటించారు. అందరితో చర్చించి కొత్త అధ్యక్షుడిని ఎన్నుకుంటారని అన్నారు. తమిళనాడు బీజేపీలో చాలామంది సమర్థులైన నేతలు ఉన్నారని అన్నారు. గత కొంతకాలంగా అన్నామల్కైని బీజేపీ అధ్యక్ష పదవి నుంచి హైకమాండ్ తొలగిస్తుందని ప్రచారం జరుగుతోంది. 2026 అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ సిద్ధమవుతోంది. అన్నాడీఎంకేతో పొత్తు కోసమేయ అన్నామల్కైని పార్టీ అధ్యక్ష పదవి నుంచి మారుస్తునట్టు ప్రచారం జరుగుతోంది. రెండు పార్టీల మధ్య పొత్తుకు అన్నామల్కై ఆటంకంగా మారారన్న వార్తలు వచ్చాయి. దీంతో తాను అధ్యక్ష పదవి నుంచి తప్పుకునేందుకు రెడీగా ఉన్నట్టు అన్నామల్కై పార్టీ హైకమాండ్‌కు సమాచారం ఇచ్చారు. ఢిల్లీలో అమిత్‌షాతో అన్నాడీఎంకే నేత పళనిస్వామి భేటీ తరువాత తమిళనాడులో రాజకీయ పరిణామాలు వేగంగా మారిపోయాయి. బీజేపీకి అన్నాడీఎంకే దగ్గరవుతున్న సంకేతాలు స్పష్టంగా వచ్చాయి. అయితే పళనిస్వామి, అన్నామల్కై ఇద్దరు కూడా గౌండర్ సామాజిక వర్గానికి చెందిన వాళ్లే దీంతో సామాజిక సమీకరణాలను దృష్టిలో పెట్టుకొని అన్నామల్కై స్థానంలో కొత్త నేతను నియమించాలన్న ఆలోచన బీజేపీ హైకమాండ్‌కు వచ్చింది. ఇద్దరు కూడా కొంగు నాడు ప్రాంతంలో పట్టున్న నేతలే.కాకపోతే పళనిస్వామి ఎన్డీఏ కూటమి సీఎం అభ్యర్థిగా త్వరలో ప్రకటించే అవకాశాలున్నాయి. అన్నామల్కై తీరుతోనే 2023లో ఎన్డీఏ కూటమికి అన్నాడీఎంకే దూరమయ్యింది. దివంగత మాజీ సీఎం జయలలితపై అన్నామల్కై అనుచిత వ్యాఖ్యలు చేశారని అప్పట్లో భారీ ఆందోళన చేపట్టారు అన్నాడీఎంకే కార్యకర్తలు. అందుకే తమిళనాడు బీజేపీ అధ్యక్ష పదవి నుంచి అన్నామల్కైని తొలగిస్తున్నారన్న వార్తలు వస్తున్నాయి.

## భద్రాద్రిలో రామయ్య కళ్యాణానికి సర్వం సిద్ధం

మొదటి పేజీ తరువాయి...

ఆలయ ప్రాంగణంలోని లక్ష్మీతాయారు అమ్మ కోవెలలో పూజలు చేసారు. బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి ఆటంకాలు కలగకుండా రక్షగా ఉండాలని కోరుతూ గరుత్మంతుని పటాన్ని ధ్వజస్తంభంపై ఎగరేస్తారు.శుక్రవారంఅగ్నిప్రతిష్ఠ, ధ్వజారోహణం, 5న ఎదుర్కోలు కార్యక్రమం జరుగునుంది. 6న నవమి రోజున తిరుకల్యాణం, పునర్వసు దీక్ష ప్రారంభం తదితర కార్యక్రమాలు జరుగుతాయి. అలాగే ఏప్రిల్ 7న మహాపట్టాభిషేకం, 12న చక్రతీర్థం, శ్రీ పుష్పయాగంతో ఉత్సవ సమాప్తి కానుంది. శ్రీరామనవమి, మహాపట్టాభిషేక మహోత్సవాలకు గవర్నర్, సీఎంలను ఆహ్వానిస్తూ అధికారులు రాజ పత్రాలను అందించారు. కాగా శ్రీ రామ నవమి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో భద్రాచలాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఇకపోతే ఏటా ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీ. సీఎం రేవంత్ రెడ్డి వస్తాడా లేక మంత్రులు తుమ్మల, పొంగులేటిలు సమర్పిస్తారా అన్నది సస్పష్టత రావాల్సి ఉంది. యావత్ భారతదేశంతో పాటు తెలుగురాష్ట్రల్లో నవమి వేడుకలు అంబరాన్ని తాకుతాయి. ప్రతి ఇల్లు, వీధి, వాడ, పట్టణం, నగరం శ్రీరామ నామ స్మరణతో ప్రతిధ్వనిస్తాయి. తెలంగాణలో భద్రాచలం, ఆంధ్రప్రదేశ్‌లోని ఒంటిమిట్ట ఆలయాల్లో జరిగే శ్రీరాముని బ్రహ్మోత్సవాలకు అంతా సిద్ధం అయ్యింది. పవిత్ర గోదావరి నది తీరంలోని భద్రాద్రిలో వెలసిన శ్రీసీతారామస్వామి ఆలయం దేశంలోని పవిత్ర పుణ్యక్షేత్రాల్లో ఒకటిగా భాసిల్లుతోంది. తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా భద్రాద్రి దేవస్థానంలో ధ్వజారోహణం నేత్రపర్వంగా సాగింది. పూర్ణిమ నాటి వరకు నిర్వహించే ఈ బ్రహ్మో త్సవాలకు సంకేతంగా అటు దేవతలకు, ఇటు మానవులకు తెలిపే విధంగా ఈ ధ్వజారోహణ జరుపుతారు. అలాగే అష్టదిక్పాలకులు, పంచలోక పాలకులు, దేవతలకు ఆహ్వానించే బేరిపూజ కార్యక్ర మాన్ని ఆచార్యులు వైభవంగా నిర్వహించారు. ఆదివారం స్వామి వారి జన్మదినం రోజైన శ్రీరామనవమి రోజు కళ్యాణం నిర్వహించనున్నారు. రామయ్య కల్యాణం, మహాపట్టాభిషేకం కార్యక్రమాలను ప్రత్యక్ష ప్రసారాల ద్వారా భక్తులు వీక్షించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు.

## ప్రధాని మోడీని మిత్ర భూషణ్‌తో సత్కరించిన శ్రీలంక

మొదటి పేజీ తరువాయి...

అవార్డును 2008లో ప్రారంభించారు. ఆ నాటి అధ్యక్షుడు మహింద రాజపక్స ఈ అవార్డును నెలకొల్పారు. గతంలో మాల్దీవుల అధ్యక్షుడు మౌమూన్ అబ్దుల్ గయూమ్, పాలస్తీనా నేత యాసర్ అరాఫత్ అందుకున్నారు. లంక అధ్యక్షుడు దిసనాయకే తనకు మిత్ర విభూషణ్ అవార్డును అందజేయడం గౌరవంగా భావిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఇది 140 కోట్ల మంది భారతీయులకు గర్వకారణమన్నారు. కొలంబోలోని ప్రెసిడెన్షియల్ సెక్రటేరియేట్‌లో జరిగిన కార్యక్రమంలో అవార్డు ప్రదానోత్సవం జరిగింది. ప్రశంసా పత్రంతో పాటు రజత పతకాన్ని అందజేస్తారు. ఆ సిల్వర్ మెడల్‌లో 9 రకాల లంక ముత్యాలు ఉంటాయి. కమలం, విశ్వం, సూర్యుడు, చంద్రుడు, వరి కంకి గుర్తులు ఉన్నాయి. మెడల్‌పై ధర్మచక్రం, బౌద్ధ సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తుంది.

## పెట్టుబడుల వేటలో జపాన్ వెళ్లనున్న రేవంత్

మొదటి పేజీ తరువాయి...

సీఎం రేవంత్‌రెడ్డి జపాన్‌లో పర్యటించనున్నారు. ఏప్రిల్ 15వ తేదీ నుంచి 23వ తేదీ వరకు 'ఒకాసా ఎక్స్‌ఫో2025'కు సీఎం రేవంత్ హాజరుకానున్నారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ఆ శాఖ ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ ఇతర అధికారులు ఈ పర్యటనకు వెళుతున్నారు. సీఎం బృందం ఏయే కంపెనీల ప్రతినిధులతో భేటీ కావాలన్న దానిపై అధికారులు ప్రణాళికలను రూపొందిస్తున్నారు. దీంతోపాటు జపాన్‌లో జరిగే పలు ఒప్పందాలపై చర్చించడానికి అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. దాదాపు ఎనిమిది రోజుల పాటు సీఎం రేవంత్‌రెడ్డి జపాన్ పర్యటనలో పాల్గొననున్నారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానం, ఏఐ ఆధారిత అభివృద్ధితో పాటు పెట్టు-బడులను రాష్ట్రానికి రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అలాగే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటులో సాంకేతిక అభివృద్ధిని అధ్యయనం చేయడంతో పాటు దాని అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని వారిని కోరే అవకాశం ఉందని అధికారికవర్గాలు తెలిపాయి. మరోవైపు ఒసాకాలో జరిగే 'ఇండస్ట్రియల్ ఎక్స్ పో-2025'లో సీఎం రేవంత్ టీ-మ్ పాల్గొంటుంది. ఈసారి జపాన్ టూర్ వల్ల రాష్ట్రం ఆర్థిక అభివృద్ధి పెరగడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. ఈ పెవిలియన్‌ను అన్ని రాష్ట్రాలు సంయుక్తంగా వినియోగించుకుంటూ, ప్రతి రాష్ట్రానికి రోజు వారీగా -టైమ్ స్లాట్ కేటాయించనున్నారు. తెలంగాణకు ప్రత్యేకంగా రెండు రోజుల పాటు అవకాశం లభించింది. ఈ సందర్భంగా తెలంగాణలోని పెట్టుబడి అవకాశాల గురించి అక్కడి పారిశ్రామిక వేత్తలకు తెలియజేయనున్నారు. ఈ ఎక్స్ పోకి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా హాజరుకానున్నారు. కేంద్రం కేటాయించిన పెవిలియన్‌లో తెలంగాణ ప్రభుత్వ స్టాల్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఇది రాష్ట్రానికి పెట్టుబడుల బాటలో కీలకంగా మారే అవకాశం ఉంది. ఈ ఏడాది దావోస్ పర్యటనలో పలు కంపెనీలను పెట్టుబడుల నిమిత్తం తెలంగాణకు ముఖ్యమంత్రి ఆహ్వానించిన విషయం తెలిసిందే. జపాన్ పర్యటన తర్వాత జూన్ లేదా జూల్కైలో సీఎం రేవంత్‌రెడ్డి అమెరికాకు వెళ్లనున్నారు. అక్కడి నుంచి పెట్టుబడులను ఆహ్వానించడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇక మరోవైపు, ఇటీవల వైరల్ అయిన హెచ్సీయూ భూముల అంశం గురించి మీడియా ప్రశ్నించగా, మంత్రి శ్రీధర్ బాబు స్పందిస్తూ ఆ విషయం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉంది, కాబట్టి నేను దానిపై మాట్లాడలేనని పేర్కొన్నారు.

# తెలివితేటలతో పనిచేస్తే కష్టపడాల్సిన అవసరం లేదు

### విధ్వంసాన్ని బహుమతిగా ఇచ్చిన వైసిపి

### మంచి చేసే నాయకుడితోనే రాష్ట్రం అభివృద్ధి

### రాష్ట్ర అభివృద్ధికి కొత్త ఆలోచనలు చేస్తున్నాం

### ముప్పాళ్లలో బంగారు కుటుంబాలతో బాబు ముఖాముఖి

అమరావతి ఏప్రిల్ 5(నిఘా న్యూస్): మంచి చేసే నాయకుడు ఉంటే ఆ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నామని, మొట్టమొదట దీపం పథకం తీసుకొచ్చిన పార్టీ తెలుగుదేశం అని అన్నారు. మహిళల కోసం డ్వాక్రా సంఘాలు తీసుకొచ్చామని, ఆలోచన విధానంలో మార్పు రావాలని సీఎం కోరారు. దూరదృష్టితో ఆలోచిస్తే మంచి జరుగుతుందని అన్నారు. ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం ముప్పాళ్లలో చంద్రబాబు పర్యటించారు. ముప్పాళ్లలో నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొని నివాళి అర్పించారు. పీ-4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలతో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాయకుడు విధ్వంసం వైపు ఆలోచిస్తే చెడు జరుగుతుందని చెప్పారు. డ్రైనేజీ సమస్య తీర్చేందుకు ఎన్ని నిధులు కావాలన్నా ఇస్తానని, భూగర్భ డ్రెయినేజీకి ఏర్పాట్లు చేస్తానని సీఎం వెల్లడిరచారు. జీవన ప్రమాణాలు పెంచుకోవాలనే మార్గదర్శులను తెచ్చామని, బంగారు కుటుంబాలను గుర్తించి ఆదుకుంటున్నామని తెలియజేశారు. తెలివి తేటలతో పనిచేస్తే కష్టపడాల్సిన అవసరం లేదని వివరించారు. జీవన ప్రమాణాలు మెరుగుపరచాలని, జన్మభూమి పిలుపు ఇచ్చినప్పుడు అందరూ స్పందించారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. జన్మభూమి పిలుస్తుంది రావాలంటే ఎన్నో కార్యక్రమాలు చేశారని, ఆర్థికంగా పైకి వచ్చినవాళ్లు సమాజానికి ఎంతో కొంత ఇవ్వాలని అన్నారు. అట్టడుగున ఉన్నవారికి చేయూత అందించాలని సూచించారు. సమాజాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తానని, తానెప్పుడు 20-30 సంవత్సరాలకు



ముందే ఆలోచిస్తానని చంద్రబాబు పేర్కొన్నారు. తమ ఆలోచన దేశంలో పుట్టిన ఏ వ్యక్తీ పేదరికంలో ఉండటానికి వీల్లేదని, పేదరిక నిర్మూలన జరగాలని అన్నారు. తలసరి ఆదాయం పెరగాలని ఆకాంక్షిస్తున్నామని, పేదల సేవలో భాగంగా ఒకటో తేదీనే పింఛన్లు ఇస్తున్నామని, పేదలకు వైద్య సేవ కింద డబ్బులిచ్చి ఆదుకుంటున్నామని తెలిపారు. స్వయం ఉపాధి కింద అనేక పథకాలు తీసుకొచ్చామని చెప్పారు. ఆర్థిక వ్యవస్థ చాలా ఇబ్బందికరంగా ఉందని, గత ప్రభుత్వం మన నెత్తిన అప్పులు పెట్టి వెళ్లిపోయిందని మండిపడ్డారు. సంపద సృష్టించాలని, ఆదాయం పెంచాలని అన్నారు. సంక్షేమ కార్యక్రమాలు చేస్తూనే అభివృద్ధి చేయాలని, అమరావతి నిర్మాణం పోలవరం కట్టాలని చంద్రబాబు స్పష్టం చేశారు. జగ్జీవన్‌రామ్ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని చంద్రబాబు అన్నారు. రాష్ట్రాభివృద్ధికి ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రాభివృద్ధి కోసం ఎప్పటి కప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నాం. మహిళల కోసం డ్వాక్రా సంఘాలను తీసుకొచ్చాం. జన్మభూమి పిలుపునిచ్చినప్పుడు అందరూ స్పందించారు. ఆర్థికంగా పైకి వచ్చినవాళ్లు సమాజానికి ఎంతో కొంత ఇవ్వాలి. అట్టడుగున ఉన్నవారికి చేయూత ఇవ్వాలి. సమాజాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తాను. నేనెప్పుడూ భవిష్యత్తు కోసం రాబోయే 20-30 సంవత్సరాలకు ముందే ఆలోచిస్తా. దేశంలో పుట్టిన ఏ వ్యక్తీ పేదరికంలో ఉండటానికి వీల్లేదు. పేదరిక నిర్మూలన జరగాలి, తలసరి ఆదాయం పెరగాలి. 2047 నాటికి ప్రపంచంలో భారత్ అగ్రగామిగా ఉంటుంది. పేదల సేవలో భాగంగా ఒకటో తేదీనే పింఛన్లు ఇస్తున్నాం. స్వయం ఉపాధి కింద అనేక పథకాలు తీసుకొచ్చామని అన్నారు. గత ప్రభుత్వం మన నెత్తిన అప్పులు పెట్టి వెళ్లిపోయింది. సంపద సృష్టించాలి, ఆదాయం పెంచాలి. సంక్షేమ కార్యక్రమాలు చేస్తూనే అభివృద్ధి చేయాలి. పీ-4 కార్యక్రమం ఓ అద్భుతం. ప్రపంచంలో ఎక్కడా ఈ తరహా కార్యక్రమం జరగలేదు. ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయి, వీటిని తగ్గించాలి. పేదరికం మీరు తెచ్చుకున్నది కాదు. కానీ, దానిని అధిగమించాలి. అవకాశాలను అందిపుచ్చుకోవడం ముఖ్యం. 8 సార్లు ఎమ్మెల్యేగా, 15 సంవత్సరాలు సీఎంగా ఉన్నాను. నా రికార్డులు బద్దలు కొట్టడం సాధ్యం కాదు. డబ్బు వల్ల సమాజంలో గుర్తింపు రాదు. మంచిపని చేస్తేనే అది సాధ్యమవుతుంది. ఎస్సీల్లో వర్గీకరణ జరగాలని 30 ఏళ్ల క్రితం నిర్ణయించాం. పేదలు ఎక్కడ ఉంటే నేను అక్కడ ఉంటా. బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలను సాధిస్తాం. 'బాబు జగ్జీవన్‌రామ్' పథకం కింద ఎస్సీలకు రెండు కిలోవాట్స్ సోలార్ విద్యుత్ అందిస్తాం. నూటికి నూరుశాతం ఎస్సీ, బీసీల పిల్లలకు గురుకుల విద్య అందిస్తాం. ఎస్సీల్లో నైపుణ్య శిక్షణ పెంపొందిస్తాం. అన్ని గ్రామాల్లో రోడ్లు బాగు చేశాం. ఇది మంచి మార్పు. వేదాద్రి-కంచల ఎత్తిపోతల పథకం పునరుద్ధరణ కోసం రూ.15 కోట్లు- ఇస్తాం. రైతు సంఘాల ద్వారా పంటలు పండిరచే బాధ్యత తీసుకుంటాం. ఏటూరు-మొగులూరు కాజ్‌వే నిర్మాణానికి రూ.2 కోట్లు- మంజూరు చేస్తాం. సుబాబుల్ రైతులకు న్యాయం చేస్తాం. తెదేపా ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కృషి చేసిన వారందర్నీ గౌరవించి ముందుకు తీసుకొస్తాం. విశాఖ స్టీల్ ప్లాంట్ ను లాభాల బాట పట్టిస్తున్నాం. రైల్వే జోన్‌ను సాధించాం. ఎవరికీ ఇబ్బంది లేకుండా పాలన సాగిస్తున్నాం. పీ-4 ద్వారా మరిన్ని కార్యక్రమాలు సాధిస్తాం అని చంద్రబాబు తెలిపారు.



దివంగత భారత మాజీ ఉపప్రధాని బాబు జాగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా,ఢిల్లీ లోని సమతా దివాస్ దగ్గర నివాళులు అర్పించిన కాంగ్రేస్ సీనియర్ నేత నరేష్.

*-రాజేంద్రనగర్, ఏప్రిల్ 05 (నిఘా న్యూస్):*

## జగ్జీవన్ రామ్ కు నివాళు లర్పించిన కార్పొరేటర్



**చిలుకా నగర్, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):** మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతిని పురస్కరించుకొని చిలుకానగర్ డివిజన్లోని షెడ్యూల్ కులాల సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతిని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, డివిజన్ టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి బాబు జగ్జీవన్ రామ్ కు ఘనంగా నివాళు లర్పించారు.

## మీర్పేట్ లో ఘనంగా డా.బీజేఆర్ జయంతి వేడుకలు



**బాలాపూర్, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):** బాలాపూర్ మండలం మీర్పేట్ కార్పొరేషన్ పరిధిలోని గాయత్రి నగర్ కూడలిలో బైగళ్ల ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టీయూఎఫ్ఐడీసీ చైర్మన్ చల్లా నరసింహారెడ్డిముఖ్యఅతిథిగా పాల్గొనీ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత అని, కులరహిత సమాజం కోసం తన జీవితాంతం కృషి చేసి, బడుగు బలహీన వర్గాల సామాజిక అభివృద్ధి పాటుబడిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ కమిషనర్ జ్ఞానేశ్వర్, మాజీ కార్పొరేటర్లు బైగళ్ల బాలమణి, గజ్జల రామచందర్ కాంగ్రెస్ నాయకులు పోరెడ్డి భాస్కర్ రెడ్డి, చల్లా బాల్ రెడ్డి, సిద్దాల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు అలవరచు కోవాలి

### చిత్రపురి కాలనీ అధ్యక్షులు వల్లభనేని అనిల్ కుమార్




**చిత్రపురి కాలనీ, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):** విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని చిత్రపురి కాలనీ అధ్యక్షులు వల్లభనేని అనిల్ కుమార్ అన్నారు. చిత్రపురి కాలనీ ఎల్ఐజీ యందు నెలకొల్పబడిన చిత్రపురి పబ్లిక్ స్కూల్ మూడవ వార్షికోత్సవం ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా చిత్రపురి కాలనీ అధ్యక్షులు అనిల్ వల్లభనేని హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దడంలో పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. కేవలం మార్కులు మాత్రమే జీవితం కాదని, తమకు ఆసక్తి ఉన్న రంగంలో ప్రతిభ చూపేలా విద్యార్థులను ప్రోత్సహించాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను కోరారు. చిత్రపురి సెక్రటరీ పిఎస్ఎన్ దొర, కోశాధికారి లలిత, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు హాజరయ్యారు.

# గొప్ప దార్శనికుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్



### మహేశ్వరం ఎమ్మెల్యే సబితా రెడ్డి

**బాలాపూర్, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):** దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి ఉండే గొప్ప దార్శనికుడు సంఘ సంస్కర్త మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా రెడ్డి అన్నారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలలో ఆమె పాల్గొనీ మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ వంటి మహనీయుల ఆశయాలు చాటిన మార్గదర్శకత్వం నేటి సమాజానికి అతి ముఖ్యమైన మార్గదర్శనమని పేర్కొన్నారు. స్వాతంత్ర సమరయోధులు సంఘసంస్కర్త, జీవితం స్ఫూర్తి దాయకమని అన్నారు. దేశ పురోగతికి ఆయన పునాదివేశారని, కార్మికలోక పక్షపాతి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మీర్పేట్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు బోక్క రాజేందర్ రెడ్డి, అర్కల భూపాల్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, సిద్దాల లావణ్య, మదారి సురేఖ రమేష్, మాజీ కౌన్సిలర్ దండు గణేష్ ముదిరాజ్, టిఆర్ఎస్ నాయకులు తిమ్మని గిరీష్, సిల్వేరి సాంబశివ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బొర్ర రవి మాదిగ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్న ప్రభుత్వం

### వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం హన్మకొండ 31వ డివిజన్ వాసవి కాలని దుర్గాదేవి కాలని, ప్రశాంత్ కాలనీలో కోటి 20 లక్షల రూపాయలతో సిసి రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన శిలాఫలకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని, చెప్పిన ప్రతి హామీ అమలు చేసి తీరుతామని అన్నారు. డివిజన్ లోని ప్రతి వార్డులో రోడ్ల నిర్మాణం సైడ్ డ్రైన్ న నిర్మాణం చేపడుతామని వివరించారు. అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలి మంజూరు చేసిన పనులను నిర్ణీత సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే అభివృద్ధి సంక్షేమం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం సమపాళ్లలో సాగుతుందని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందు వెళ్తుందని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మామిండ్ల రాజు మాజీ కార్పొరేటర్ వేల్పుల మోహన్ రావు డివిజన్ అధ్యక్షుడు అన్నేశ్వరపు సురేందర్, కాలని వాసులు పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్ కు భారతరత్న ప్రకటించాలి



### జగ్జీవన్ రామ్ జయంతిలో డిబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్

**హనుమకొండ, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):** దేశ స్వాతంత్రం కోసం,సాంఘిక సమానత్వం కోసం,దళితుల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడిన మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ కు భారతరత్న అవార్డును ప్రకటించాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబీఎఫ్) జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ డిమాండ్ చేశారు. శనివారం హనుమకొండ అంబేద్కర్ భవన్ లో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన జగ్జీవన్ రామ్ 118 వ జయంతి ఉత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత బాబు జగ్జీవన్ రామ్ ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు పోవాలన్నారు. దళితులపై దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయని వీటిని అరికట్టడంలో పోలీసులు విఫలమవుతున్నారని, ఎస్సీ ఎస్టీ కేసులలో స్టేషన్ బెయిల్ ఇస్తూ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారని, అట్రాసిటీ కేసులలో నిందితులకు స్టేషన్ బెయిల్ ఇవ్వకుండా ఆదేశాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను ఆయన కోరారు. జిల్లా వ్యాప్తంగా దళితులకు చెందిన అసైన్డ్, పట్టా భూములను ఇతర కులస్తులు కబ్జాలు చేస్తున్నారని,వారిపై కఠిన చర్యలు తీసుకొని దళితుల భూములకు పట్టాలు మంజూరు చేయాలని ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు.

# రామంతపూర్ లో జగ్జీవన్ రావు 117వ జయంతి వేడుకలు



### డివిజన్ బిజెపి అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా

**రామంతాపూర్, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):** రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్త ఆధ్వర్యంలో రామంతపూర్ మెయిన్ రోడ్ మినీ ట్యాంక్ బండ్ వద్ద గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద 117వ జయంతి ని ఘనంగా నిర్వహించారు. రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి ముఖ్యఅతిథిగా హాజరై బాబు జగ్జీవరావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, దళిత బాంధవుడు, సమతావాది సంఘసంస్కర్త, అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బండారు వెంకటరావు, ముత్తినేని జగదీష్, రేవు నరసింహ కురుమ, సంకూరి కుమారస్వామి, ఉలుగొండ నారాయణ దాసు, దళిత మోర్చా డివిజన్ అధ్యక్షులు పడిగం నాగేష్, ఊరే నాగేష్ గుప్తా, నందకిషోర్ యాదవ్, మాసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సావుల్ల శ్రీను, శ్రీనివాస్, తమ్మలి రవి, పలుగుల అంజయ్య పటేల్, దర్శనాల సుధాకర్, జెక్క పర్వతాలు, ఆనంద్, జట్టా సాయి ధీరజ్, అంబటి భాగ్యలక్ష్మి, అరుణ, శీలం సుధారాణి, దయానంద రెడ్డి, ప్రభు లింగం, వెంపటి మధు, డివిజన్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



సంగారెడ్డి జిల్లాలో శనివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎంపీడీవో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. స్వాతంత్ర ఉద్యమ పోరాట యోధుడిలాగే (1946) నాటి భారత తాత్కాలిక ప్రభుత్వంలో కేంద్ర మంత్రి నుండి 1977లో ఉప ప్రధానిగా సమాజానికి సేవలు చేశారని కొనియాడారు.

*-నిజాంపేట్, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):*

## కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

### పాల్గొన్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి



**రామంతాపూర్, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):** రామంతాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ నగర్ కాలనీ లో 33 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన మొదటి అంతస్తు కమ్యూనిటీ హాల్ ను శనివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి బిఆర్ఎస్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, గంధం నాగేశ్వర్ రావు, సీనియర్ నాయకులు బోసాని పవన్ జహంగీర్, కాలని అధ్యక్షుడు సంతోష్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కమలానగర్ లో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**బాలాపూర్, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లేల్ గూడ కమలానగర్ కాలనీలో బాబు జగ్జీవన్ రామ్ వేడుకలు కాలనీ వాసులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహనీయుల విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అన్యాయానికి, అసమానతలకు ఎదురు నిలబడి సామాజిక న్యాయ సాధనకు జీవితాంతం పోరాడిన డా.బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆశయాల కోసం కృషి చేయాలని, అందరికీ సమాన హక్కులు అవకాశాలు కలిగే సమాజం నెలకొల్పడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్లు మాదారి సురేఖ రమేష్, సిద్ధల లావణ్య బీరప్ప, ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, మాజీ వార్డు సభ్యులు ఎల్లయ్య, లింగప్ప మహిళా సమైక్య నాయకురాలు గంగమ్మ కాలనీ వాసులు లక్ష్మణ్, కాశీరాం యాదవ్, రాములు నాయక్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పోతురాజు బాలకృష్ణ, గౌతమ్ యువజన నాయకులు అనుబంధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరులో బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు



**పెబ్బేరు, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):** పెబ్బేరు పట్టణ కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం బాబు జగ్జీవన్ రావ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు, దళితుల హక్కుల కోసం పోరాటం చేసిన మహానీయుడు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ అని ఆయన జ్ఞాపకాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు వెంకట్రాములు, మార్కెట్ డైరెక్టర్ మోతే రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్ సాగర్,మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,జగదీశ్వర్ రెడ్డి,భాను ప్రకాష్ రెడ్డి,సత్యనారాయణ రెడ్డి,సత్యనారాయణ,సునీల్, బురమోని రాములు యాదవ్, గంధం సాయి కుమార్,రణధీర్ రెడ్డి,సాయి గౌడ్,ధూపం సర్వేస్,భాను ప్రకాష్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ చేసిన మాజీ సర్పంచ్ సాయిలు



నిజాంపేట్, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్): సంగారెడ్డి జిల్లా కొత్తపల్లి లో రేషన్ షాప్ లో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన మాజీ సర్పంచ్ సాయిలు మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీని ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని అలాగే పౌరసరఫరాల శాఖ ద్వారా ప్రతి లబ్ధిదారుడికి ఆరు కిలోల సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రేషన్ డీలర్ సాయిలు కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాయిలు శంకర్ కురుమ మల్లేష్ నీరుడి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ బి కాలనీలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



మౌలాలి, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్): బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ అధ్యక్షులు కొలెపాక అంజయ్య ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడిగా, సంఘసంస్కర్తగా తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించి 50 ఏళ్లపాటు పార్లమెంటేరియన్ గా 30 ఏళ్ళు పాటు కేంద్రమంత్రిగా ఆధునిక భారతదేశపు నిర్మణానికి స్పూర్తివంతమైన సేవలు అందించి తన జీవితాన్ని సమసమాజ స్థాపన కొరకు కృషి చేసిన ఘనత మన భారత మాజీ ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ కే చెందుతుందని వివరించారు.జగ్జీవన్ రామ్ కోరుకున్న అసమానతలు లేని ఒక స్వేచ్ఛయుత ప్రజాస్వామ్యం కోసం ఎనలేని కృషి చేసిన వారి అడుగుజాడల్లో మనం పయనించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు,జై బాపు, జై బీమ్, జై సంవిధాన్ కోర్డినేటర్ సీతారాం రెడ్డి, డివిజన్ అధ్యక్షులు అంజయ్య, శ్రీనివాస్, మల్లికార్జున్, నవీన్, కిషోర్, నరేందర్, మల్లేష్, శ్రవణ్ గౌడ్, రమేష్, వేణు, శ్రీనివాస్,టిల్లు, సురేష్ గౌడ్, సమ్మయ్య, శ్రీకాంత్, వేణు, జెమినీ, లాజర్, అనిల్,నిక్కీగౌడ్, జోసఫ్, అంజయ్య, రాణి, శిరీష, యాకూబ్ పాల్గొన్నారు.

## ఆచార్య ఎన్.జి.రంగా విశ్వ విద్యాలయం విద్యార్థుల రక్తదానం

### అసోసియేట్ డీన్ డాక్టర్.శ్రీనివాస్



కోరుకొండ, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్): ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు ఆర్ ఎ డబ్ల్యూ ఈ పి ప్రోగ్రామ్ లో భాగంగా వారం రోజుల పాటు నిర్వహించే జాతీయ సేవా పథకం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా రెండవ రోజు శనివారం ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఇందులో కో ఆపరేటివ్ బ్లడ్ డోనర్స్ వారి సహకారంతో రక్తదాన శిబిరము,ఉచిత కంటి వైద్య శిబిరము,ఉచిత దంత వైద్య శబిరము నిర్వహించారు. కళాశాల అసోసియేట్ డీన్ డా.శ్రీనివాస్ మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన ఎన్నో జీవితాలను కాపాడవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డా.సిహెచ్.సునీత, డా.హెచ్.శ్రీనివాస్, డా.బి.సంతోష్, న్.వర్ధమాన్, డి.సత్యనారాయణ, డా.డి.చిన్ని పాల్గొన్నారు. వ్యవసాయ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేసారు.

## భట్లపెనుమర్రులో జడ్పీ స్కూలు వజ్రోత్సవ వేడుకలు



మొవ్వ, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్): మొవ్వ మండలం భట్లపెనుమర్రు గ్రామంలో పోలవరపు శేషయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వజ్రోత్సవ వేడుకలు శనివారం పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేడుకలకు అప్పటి విద్యార్థులందరూ తమ కుటుంబాలతో హాజరై వేడుకలలో పాల్గొన్నారు. వజ్రోత్సవ వేడుకలలో భాగంగా పాఠశాలలో జాతీయ పతాక రూపశిల్పి పింగళివెంకయ్య, పాఠశాల వ్యవస్థాపకులు పోలవరపు శేషయ్య విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చలసాని బాబు రాజేంద్రప్రసాద్ (సి.బి.ఆర్), కృష్ణవేణి విద్యాసంస్థల అధినేతచి గురుపాటి వరప్రసాద్, సర్పంచ్ మట్టా ఇందిర, ఉప సర్పంచ్ చలసాని వెంకటరత్నం, చలసాని అశోక్ కుమార్, ప్రధానోపాధ్యాయులు సిహెచ్. ఎస్. బి.కె. సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు, గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 1949-50 నుంచి 2024-25 విద్యా సంవత్సరం వరకు చదువుకున్న పరిసర గ్రామాలకు చెందిన పూర్వ విద్యార్థులు తమ వయసును సైతం లెక్క చేయకుండా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో అప్పటి విధులు నిర్వహించిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.

# మొర్రాయిపల్లిలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర



### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి

ముస్తాబాద్, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్): రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో భాగంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ముస్తాబాద్ మండలం మొర్రాయిపల్లి గ్రామంలో వీధి వీధిన గడపగడపకు తిరిగి జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ నినాదాలతో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది.మనమంతా ఇప్పుడిప్పుడే రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారా మాత్రమే విద్యా పరంగా, రాజకీయంగా అభివృద్ధి చెందుతున్నామని నాయకులు పేర్కొన్నారు.ఇది ఓర్వలేని మనువాదుల ఒత్తిడికి తలొగ్గి రాజ్యాంగాన్ని మార్చడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తున్న విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బాల్ రెడ్డి హెచ్చరించారు.తదుపరి గజ్జల రాజు మాట్లాడుతూ బిజెపి అంటేనే మతతత్వ పార్టీ అని, అధికారంలోకి రావడానికి ముందు దేవుని పేరుతో మాయ మాటలు చెప్పి,కులాల మధ్య,మతాల మధ్య,చిచ్చు రేపుతూ హిందుత్వ ముసుగులో ప్రజలను మోసం చేసి బిజెపి అధికారంలోకి వచ్చిందన్నారు. రాజ్యాంగం ఇచ్చిన తమ హక్కుల ద్వారా బహుజన కులాలు విద్యా పరంగా, రాజకీయంగా సామాజికంగా కులమతాలకు అతీతంగా ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతుంటే ఇది ఓర్వలని బిజెపి కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తుందని, మనమంతా రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని లేదంటే పూర్వ కాలం లాగా బానిస బ్రతుకులుగా మారుతాయని తెలిపారు.రాజ్యాంగం ఇచ్చిన హక్కులను ప్రజలకు తెలియజేస్తూ వారిని చైతన్య పరుస్తూ కేంద్ర ప్రభుత్వం విధానాన్ని ఎండగడతామని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇన్చార్జ్ నాగం కుమార్,మాజీ జడ్పీటీసీ నర్సయ్య మాట్లాడుతూ రాజ్యాంగం ఇచ్చినటువంటి ఆర్టికల్స్ ను పక్కనపెట్టి కేంద్ర ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ విధ్వంసాలను రెచ్చగొడుతూ ప్రజలమధ్య కుల,మత బేధాలు తీసుకొచ్చి నయవంచన చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు.ఇప్పటికైనా ప్రధానమంత్రి, హొంమంత్రి తమ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ తలారి రాణి నర్సయ్య జిల్లా మండల గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు రాజులా బతకాలన్నదే కూటమి లక్ష్యం

### ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బత్తుల



కోరుకొండ, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్): రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలం బొల్లెద్దుపాలెం గ్రామంలో రైతు సేవా కేంద్రాలా ద్వారా ధాన్యం కొనుగోలు చేసేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఈ సందర్భంగా బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ రైతుల కోసం గిట్టుబాటు ధరలు కల్పించామని, పండించిన ప్రతి గింజ కూడా కొనుగోలు చేస్తామని, రైతులకు కావలసిన పరికరాలు ధాన్యం సంచులు అవసరమైన మేరకు సకాలంలో అందిస్తామని, రైతును రాజుల బ్రతికేలా, రైతు కుటుంబాలకు నష్టం వాటిల్లకుండా చూసే భాధ్యత మన ప్రభుత్వం తరపున నేను తీసుకుంటున్నాను అని సభాముఖంగా తెలియపరిచారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేశామని అలాగే గత ప్రభుత్వం ఇచ్చిన ధర కంటే ఇప్పుడు అధిక ధరకు కొనుగోలు చేసి రైతుల అభ్యున్నత్తికి పాటు పడే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని తెలియజేసారు. అదే విధంగా గతంలో ధాన్యం అమ్ము కోవడానికి ఎక్కడో దూరంగా ఉన్న రైస్ మిల్లులకు వెళ్లి అమ్ముకు నేవారని కానీ నేడు మీకు దగ్గరగా అందుబాటులో ఉండే ఏదైనా రైస్ మిల్ నందు ధాన్యం అమ్ముకునే వెసులు బాటు కల్పించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆర్. కృష్ణ నాయక్, అగ్రికల్చర్ ఎడి మల్లిఖార్జున రావు, ఏవో గౌరీదేవి ఎమ్మెస్వో, జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# కుల రహిత సమాజం కోసం కృషిచేసిన బాబు జగ్జీవన్ రామ్

### బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పించిన మహేశ్వరం నేతలు



మహేశ్వరం అర్బన్, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్): డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మహేశ్వరం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎమ్మెస్ ఎఫ్ ఆధ్వర్యంలో భారత ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీ విగ్రహానికి పులమాల వేసి గణంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కుల రహిత సమాజం కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు మరువలేనివని అన్నారు. జగ్జీవన్ రావ్ సుదీర్ఘ కాలం పాటు కేంద్ర క్యాబినెట్లో మంత్రిగా, ఉప ప్రధానిగా పనిచేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఆయన చేసిన సేవలను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశానికి సుదీర్ఘ కాలం సేవలు అందించిన గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్. ఆయన సేవలు ఉపయోగించుకొంది కానీ ఆయనను ప్రధాన మంత్రి కాకుండా కుట్రలతో,కులతత్వ శక్తితో అడ్డుకున్నారు అన్నారు. కనీసం అయన సేవలను పరిగనలోకి తీసుకొని ప్రభుత్వం భారత రత్న ప్రకటించాలన్నారు. దళితులకు, దేశానికి సేవలు చేసిన మహనీయుడిని మనందరం గౌరవించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి గట్టగాళ్ళ ప్రశాంత్ మాదిగ, మండల ఇంచార్జీ బక్కని రవి మాదిగ, మహేశ్వరం మండలం అధ్యక్షుడు ఎర్ర గణేష్ మాదిగ, ఎంఎస్పి మండల అధ్యక్షుడు ఎర్ర కృష్ణ మాదిగ, తొంట రవి మాదిగ, కృష్ణ మాదిగ అర్జున్ మాదిగ, గణేష్ మాదిగ, శ్రీశైలం మాదిగ, బక్కని రాజు మాదిగ, భానుప్రసాద్ మాదిగ,సత్యం ఒలియాధసారి తదితరులు పాల్గొన్నారు.

# పిత్తాశయం రాళ్లతో (గాల్ బ్లాడర్ స్టోన్ తో) అప్రమత్తం

### శస్త్ర చికిత్స వైద్యులు డా.జాకీర్ హుస్సేన్



హైదరాబాద్, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్): పిత్తాశయం అనేది కాలేయం కింది భాగాన ఉంటుందని, ఇది కాలేయం ద్వారా ఉత్పత్తి చేయబడిన పిత్తాన్ని స్వీకరించి, నిలువ చేసుకుని, పిత్త వాహిక ద్వారా విడుదల చేస్తుందని, పిత్తం ఆహారంలోని కొవ్వులను జీర్ణం చేయడంలో సహాయపడుతుందని సీనియర్ వైద్యులు, శస్త్ర చికిత్స వైద్య విభాగపు అధికారి డాక్టర్ జాకీర్ హుస్సేన్ వెల్లడించారు. పిత్తాశయం సంచి ఆకారంలో ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలోని నాంపల్లి ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాజియా నౌషీన్ సిద్దిఖా ఆధ్వర్యంలో తనతో పాటు ఆర్. ఎం. ఓ శస్త్ర వైద్యులు డాక్టర్ క్రాంతి కిరణ్, శస్త్ర వైద్యులు డాక్టర్ కిషోర్ పిత్తాశయం రాళ్ల సమస్యతో ఆరోగ్య కేంద్రానికి సందర్శించిన ప్రజలలో లాప్రోస్కోపీ సర్జరీకి ఫిట్నెస్ లేని ప్రజలకు ఓపెన్ సర్జరీ ద్వారా తొలగించడం జరుగుతుందని వెల్లడించారు. నాంపల్లి ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను జిల్లా కలెక్టర్ ప్రశంశించారని గుర్తు చేశారు. ప్రైవేట్ ఆస్పత్రులలో పిత్తాశయం రాళ్ల శస్త్ర చికిత్సకు లక్షా 50 వేల వరకు తీసుకుంటారని వెల్లడించారు. కావున ప్రజలు నాంపల్లి ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పిత్తాశయం రాళ్లు ఉంటే లక్షణాలు తెలిపారు. తీవ్రమైన కడుపు నొప్పి, జీర్ణ క్రియ సమస్య, వాంతులు, కొంతమందిలో పచ్చకామెర్లు రావడం తదితర లక్షణాలు తెలిపారు. కారణాలు గతంలో 50 సంవత్సరాలు పైబడిన వారికి పిత్తాశయం రాళ్లు ఏర్పడేవని తెలిపారు. కాలక్రమేణ ఆధునిక యుగంలో జీవనశైలిలో మార్పులు రావడంతో వయసుకు సంబంధం లేకుండా చిన్నారుల నుంచి మధ్య వయసులో వారికి సైతం పిత్తాశయం రాళ్లు ఏర్పడడం సర్వసాధారణంగా మారిందని స్పష్టంగా వివరించారు. అధికంగా మహిళలే ఈ సమస్యకు గురవుతున్నారని గుర్తు చేశారు. ఊబకాయం, జంక్ ఫుడ్, బేకరీ పదార్థాలు, తినే ఆహారంలో నాణ్యతలేని నూనె పదార్థాలు వాడడం తదితర కారణాలు తెలిపారు. పైన సూచించిన అనారోగ్య లక్షణాలను నిర్లక్ష్యం చేస్తే మాత్రం శరీరంలోని ఇతర అవయవాలకు అనారోగ్య సమస్యలు ఏర్పడే అవకాశాలు ఉన్నాయని స్పష్టంగా వివరించారు. పైన సూచించిన లక్షణాలు కనిపించిన వెంటనే ఆరోగ్య కేంద్రానికి సందర్శిస్తే, అల్ట్రాసోండ్ స్కాన్ ద్వారా వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, పిత్తాశయం రాళ్లు ఉన్నట్లు నిర్ధారణ అయితే ఓపెన్ సర్జరీ ద్వారా పిత్తాశయం రాళ్లను తొలగించడం జరుగుతుందని తెలిపారు. పిత్తాశయం రాళ్లు శస్త్ర చికిత్స ద్వారానే తొలగించబడతాయని సూచించారు.



నల్లకుంట డివిజన్ లోని స్ట్రీట్ నెంబర్ - 4 లో రూ.9 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేస్తున్న డ్రైనేజీ పైప్ లైన్ పనులను ప్రారంభించిన అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్. హాజరైన కార్పొరేటర్ అమృత తదితరులు.

*-నల్లకుంట, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):*

## బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతి



బాలాపూర్, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్): మాజీ ఉప ప్రధాని డా బాబు జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా మీర్పేట్ మహనీయుల చౌరస్తాలో బహుజన ఐక్య వేదిక అధ్వర్యంలో జయంతి వేడుకలు దాసరి బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మీర్పేట్ మున్సిపల్ కమిషనర్ జ్ఞానేశ్వర్ హాజరయ్యారు. పూల మాలలు వేసి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. డా.బాబు జగ్జీవన్ రామ్ బహుజనుల కొరకు చేసిన సేవలు, అయన పోరాటాలు ఎంతో గొప్పవని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఐక్య వేదిక అధ్యక్షులు పాండు, పల్లె జంగయ్య, మాజీ కార్పొరేటర్ మల్లేష్ ముధిరాజ్, రాజలింగం, మాజీ ఉప సర్పంచ్ బాలప్ప, మాజీ ఎంపీటీసీ సిద్దాల ధశరథ, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు దాసరి అరవింద్, సీఐటీయూ శేఖర్ యాదవ్, యాదగిరి చారి, బి సుధాకర్, జీహెచ్ఎంసీ సూపర్ వైజర్ బాలకృష్ణ, ప్రభాకర్, మల్లికార్జున్, వెంకయ్య, రాజలింగం, రవీంధర్, పరమేష్, దర్శన్ దినేష్, సూపర్వైజర్ రాజరెడ్డి, సంపత్, బి.శ్రీనివాస్, శంకరయ్య గౌడ్, నరసింహ రావు తధితరులు పాల్గొన్నారు.

## జల్ పల్లిలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



జల్ పల్లి, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్): జల్ పల్లి మున్సిపాలిటీ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధుడిగా ఉప ప్రధానిగా భారతదేశానికి ఎనలేని సేవలందించిన ప్రజా నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ వెంకట్రాం, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు యాదగిరి, లక్ష్మీనారాయణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ షేక్ జహంగీర్ ఎమ్మార్పీఎస్ నాయకులు దొబ్బల నరసింహ, రామారావు, యాదగిరి, దానయ్య, శివకుమార్, దేవేందర్, వై.జంగయ్య, మహేందర్, రాజు, వై.మహేందర్, శ్రీనాథ్, బిజెపి నాయకులు గౌర మురళి, కుమార్, నవాజ్, మసూద్, రమేష్, గణేష్, చంద్రయ్య, యాదగిరి, మున్సిపల్ అధికారులు రతన్, సురేందర్, కుమార్, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో బిజెపిని బలోపేతం చేసిన బొక్క నరసింహారెడ్డి

### నరసింహారెడ్డిని సన్మానించిన జల్పల్లి బిజెపి నాయకులు



పహాడీషరీఫ్, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్): రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడుగా 9 సంవత్సరాలు సేవలందించిన జిల్లాలో పార్టీని బలోపేతం చేసిన బొక్క నరసింహారెడ్డి ని బిజెపి రంగారెడ్డి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ శాంతి కుమార్, బీజేవైఎం రంగారెడ్డి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ బోడ హరి కృష్ణ నేత, జల్పల్లి మున్సిపాలిటీ బీజేవైఎం యువ నాయకులు వీరబత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో బొక్క నరసింహ రెడ్డిని శాలువాతో సత్కరించారు. వారికి ధన్యవాదాలు తెలియజేశారు. వారి సేవలను గుర్తించి బిజెపి పార్టీ వారికి మరింత ఉన్నత పదవులు ఇవ్వాలని కోరుకున్నారు.

## జగ్జీవన్ రామ్ కు నివాళులు అర్పించిన షెడ్యూల్ కులాల సేవా సంఘం



చిలుకానగర్, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్): చిలుకానగర్ షెడ్యూల్ కులాల సేవా సంఘం ప్రతినిధులు శామీర్పేట చంద్రయ్య, దాసరి యాదగిరి ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి కార్యక్రమంలో ఉప్పల్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ దేవసాని బాలచందర్ పాల్గొని జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి చిలుకా నగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సంగి స్వామి యాదవ్, సీనియర్ నాయకులు పాల్వంచ విఠల్, తిరుపతి సత్యనారాయణ, కిషన్, కార్తీక్, బోడవిద్యాసాగర్సార్, పెండెం నాగార్జున సాగర్, ముత్యాల కృష్ణారెడ్డి, తాటికంటి కిరణ్, వాసు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమీషనర్ పి.సరస్వతి ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

*–బాలాపూర్, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):*

## ఆదర్శనేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్

### అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



**అంబర్ పేట, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):** దేశ స్వాతంత్ర్యం కోసం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శనేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని గోల్నాకలోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే, కార్పొరేటర్లు విజయకుమార్ గౌడ్, అమృత నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఎనలేని కృషిచేశారని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతోత్సవ కమిటీ ప్రతినిధులు ఆర్ఎస్ మహేష్, భూపతి లక్ష్మణ్, ఆర్కే బాబు, రెడ్డపాక రాము, రాజేష్, రైస్, బిఆర్ఎస్ నాయకులు సురేష్ గౌడ్, మల్లేష్ గౌడ్, బిజెపి నాయకులు కేజె బాబు, లక్ష్మణ్, మధుసూదన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కోరుకొండలో జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

### వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ



**కోరుకొండ, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):** భారత స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషిచేసిన సంఘసంస్కర్త, భారత మాజీ ఉపప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా కోరుకొండ మండలం కనుపూరు గ్రామంలో డా.బాబు జగజ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కమిటీ కో–ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి డా.బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.

## వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదంపై బీజేపీ హర్షం



**మహేశ్వరం, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):** వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు పార్లమెంటు, రాజ్యసభలో ఆమోదం పొందినందుకు జల్పల్లి మున్సిపాలిటీ నాయకుడు షేర్ సింగ్ యోగి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ బిల్లుకు మద్దతు తెలిపిన ఎన్డీఏ కూటమి ఎంపీలకు ధన్యవాదాలు తెలిపారు.–

## బెల్లంకొండలో జగ్జీవన్ రామ్ జయంతి



**బెల్లంకొండ, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల నందు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ఆయుష్ వైద్యాధికారి పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దబాబు ప్రిన్సిపాల్ పాఠశాల ఉపాధ్యాయులు, ఆయుష్ సిబ్బంది వెంకటరామయ్య భూక్య హనుమంతరావు నాయక్ యోగా టీచర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# నల్లగొండలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ఆవిష్కరణ

### ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా



**కోరుకొండ, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):** అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పోరాడిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని దేశానికి ఆయన చేసిన సేవలు ఆదర్శనీయమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు, రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పేర్కొన్నారు. శనివారం బాబు జగ్జీవన్ రావ్ జయంతి సందర్భంగా సీతానగరం మండలం నల్లగొండ ఎస్సీ ఏరియాలో బాబు జగ్జీవన్ రామ్ నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా చేతుల మీదుగా గ్రామస్తులు నిర్వహించారు. అనంతరం కూనవరం గ్రామంలో బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకల కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పాల్గొన్నారు ఈ సందర్భంగా జక్కంపూడి రాజా మాట్లాడుతూ ఒక వైపు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే, మరోవైపు సామాజిక సమాన త్వం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని సమరం సాగించిన సామాజిక విప్లవ యోధుడు బాబూ జగ్జీవన్‌రామ్ అని ఆయన అన్నారు. జగజ్జీవన్ రామ్ జీవితం అందరికి స్ఫూర్తి దాయకమని ఆయన చూపిన బాటలో నేటి యువత ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశర్లపూడి శ్రీను,చింతల జనార్దన్ గంగాధర్,పెంకే మహేష్ నల్లగొండ, కూనవరం గ్రామానికి సంబంధించిన నాయకులు పాల్గొన్నారు.

# ముస్తాబాద్ లో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**ముస్తాబాద్, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్మెట రాజు అధ్యక్షతన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పలువురు నాయకులు మాట్లాడుతూ అట్టడుగు స్థాయి నుంచి విద్యావంతునిగా, రాజకీయ నాయకునిగా ఎదిగిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు జరపడం హర్షణీయమన్నారు. ఆయన జనవరి 1979 నుండి జూలై 1979 వరకు భారత ఉప ప్రధానమంత్రిగా అలాగే భారత రక్షణ మంత్రిగా కీలక పాత్ర పోషించారన్నారు. వేర్వేరు పదవీ కాలంలో కేంద్ర వ్యవసాయ మంత్రిగా ఆయన ప్రారంభించిన హరిత విప్లవం భారత వ్యవసాయం ఆధునీకరణకు గణనీయంగా దోహద పడిందని తెలిపారు. ముఖ్యంగా 1974 కరువు సమయంలో తీవ్రమైన ఆహార సంక్షోభాన్ని పరిష్కరించే బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించారని వారి ఆశయాలను కొనసాగిస్తూ వారి అడుగుజాడల్లో నడవాలని పేర్కొన్నారు. మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య మాట్లాడుతూ ముస్తాబాద్ లో జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని పెట్టేందుకు అధికారులు సహకరించాలని కోరారు. ఎస్సీ ఎస్టీ బీసీలు సమన్వయంతో ఐకమత్యంగా కలిసి పనిచేస్తే రాజ్యాధికారం వస్తుందన్నారు. చట్టసభల్లో మనం ఉంటేనే మన సమస్యలు మనమే పరిష్కరించుకోవచ్చని సూచించారు. ఇప్పటికైనా కులాల కతీతంగా రాజకీయ చైతన్యం రావాలని కుల రాజకీయం చేస్తే అధికారం రాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తలారి రాణి సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు బాల్రెడ్డి గజ్జల రాజు, మండల రెవెన్యూ అధికారి సురేష్, స్థానిక ఎస్సై గణేష్, ఎంపీడీవో బీరయ్య, నాయకులు పెద్దిగారి శ్రీనివాస్ ,సుంచు మల్లేష్, నల్ల నర్సయ్య, స్వామి వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆకలి తీర్చేందుకే సన్నబియ్యం

### బియ్యం పంపిణీని ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ




**వరంగల్, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెపట్టిన సన్న బియ్యం పంపిణి కార్యక్రమాన్ని తూర్పు కోట కొత్తగడ్డలో ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా మంత్రి కొండా సురేఖ మేయర్, కలెక్టర్, కమీషనర్ లతో పాటు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభకు స్థానిక కార్పొరేటర్ బోగి సువర్ణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ప్రజాపాలన అందిస్తుందని ముఖ్యంగా ఫ్రీ బస్సు ఉచిత కరెంట్ గ్యాస్ సబ్సిడీ రైతు రుణమాఫీ ఉద్యోగ నియామకాలు చేస్తూ ప్రజలకు అండగా ప్రభుత్వం పని చేస్తుందని భవిషత్తులో మరిన్ని పథకాలతో ప్రజలు అండగా ఉంటుందని ప్రజలందరూ పనిచేసే ప్రభుత్వానికి సపోర్ట్ గా నిలవాలని కోరారు ఈ కార్యక్రమంలో కలెక్టర్ సత్య శారద, మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే లతో పాటు ఎమ్మార్వో నాగేశ్వరావుతో పాటు రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజు ఏసీపీ నందిరామ్ నాయకులు సీఐ, ఎస్ ఐ లు రేషన్ డీలర్ రాజబోయిన కుమార్ యాదవ్ అధికారులు స్థానిక డివిజన్ అధ్యక్షులు దూదయ్య నాయకులు సంగర బోయిన చందర్ బెడదా వీరన్న రాంబాబు, కరుణాకర్,కుమార్ కృష్ణ రాజేష్ రాణి రవీందర్ శబ్బర్ ప్రవీణ్ చుక్క రాజు ప్రతాప్ రాజు బోలేషాతో పాటు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మేడ్చల్ లో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**మేడ్చల్, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు కిష్టాపూర్ లో బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం అహర్నిశలు కృషిచేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రావ్ అని కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు, గొప్ప సంఘ సంస్కర్త, రాజకీయవేత్త అని, బీహార్లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చాడని, అతను బాబూజీగా ప్రసిద్ధి పొందడం జరిగిందని అన్నారు. భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించాడని తెలిపారు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడు. ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించాడు. 1935లో దళితులకు సమానత్వం సాధించడానికి అంకితమైన సంస్థ అయిన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ స్థాపనలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఆయన జవహర్‌లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో , కార్మిక మంత్రిగా భారతదేశపు మొదటి మంత్రివర్గంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా పనిచేశారని, భారత రాజ్యాంగ సభలో సభ్యుడిగా కూడా పనిచేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉదండపురం సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుర్గం శంకర్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ, నాలుగో వార్డ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తొంట యాదయ్య, ఎమ్మార్పీఎస్ యువసేన జిల్లా అధ్యక్షులు పరశురాం మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు తుడుం రమేష్ బాబు, శివ, రామకృష్ణ, నరేందర్, భుజంగరావు, స్వామి, హరి, దశరథ, తదితరులు పాల్గొన్నారు.

గండేపల్లి మండలం తాళ్లూరులో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి (జియ్యన్న) గుడికి విద్యుత్ ఇన్వేటర్ ను బహూకరించిన జగ్గంపేట మండలం మల్లిశాల టిడిపి నాయకులు, మల్లిసాలగ్రామపంచాయతీ 14 వ వార్డు సభ్యులు ఇంజరపు దుర్గ మేరీ దంపతులు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్. బాస్కరాచార్యులు, ఎం.రమేషా చార్యులు, కె.రామకృష్ణాచార్యులు, కె.వెంకటేశ్వరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.



*–గండేపల్లి, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):*

## బనగానపల్లెలో జగ్జీవన్ రామ్ కు మంత్రి నివాళులు



**కొలిమిగుండ్ల. ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):** బనగానపల్లె పట్టణంలో రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి శనివారం అధికారులతో కలిసి పర్యటించారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల హాస్టల్ను మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. హాస్టల్లో ఉన్న బాలికలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి హాస్టల్ సిబ్బందికి సూచించారు. అనంతరం మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఎస్ఆర్బిసి కాలువను పరిశీలించారు. పట్టణంలో ఉన్న మంత్రి క్యాంప్ కార్యాలయంలో డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకల సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.౹

## జగ్జీవన్ రామ్ కు నివాళు లర్పించిన కోలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సూరారం డాక్టర్ జగ్జీవన్ రామ్ భవన్ లో దళిత సంఘాల ఐక్య వేదిక కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా కోలన్ హన్మంత్ రెడ్డి ఆ మహనీయుని విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతు బాబూజీ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త, గొప్ప రాజకీయవేత్త అని కొనియాడారు. భారత అత్యున్నత ఉప ప్రధాని పదవిని అధిష్టించిన అణగారిన వర్గాల ఆశాజ్యోతి అన్నారు. ఆ గొప్ప యోధుడికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్యవేదిక కమిటీ చైర్మన్ డాక్టర్ అవిజ జేమ్స్,130 డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, 129 డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్య నారాయణ , 130 డివిజన్ మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి దళిత సంఘాల ఐక్యవేదిక సభ్యులు పాల్గొన్నారు.

## పాకాలలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**చంద్రగిరి, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలో పాకాల తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సంతోష్ సాయి ఆధ్వర్యంలో శనివారం భారత మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగజీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించి, ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పాకాల తాసిల్దార్ సంతోష్ సాయి మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం పోరాడారని, వారి హక్కుల కోసం ఆయన జీవితాంతం సాగించిన పోరాటం ఆదర్శనీయమని, ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని కొనియాడారు. చిన్న వయస్సులోనే రాజకీయాల పట్ల ఆకర్శితులై రాజకీయాల ద్వారానే ప్రజలకు మంచి చేయగలమని నమ్మి, బీహార్ లోని మారుమూల ప్రదేశం నుండి వచ్చి తన రాజకీయ జీవితంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ,మంత్రి,మరియు కేంద్రంలో క్యాబినెట్ మంత్రిగా,ఉప ప్రధానిగా వివిధ హెూదాలలో 32 ఏళ్ల పాటు పనిచేసి,నేడు మనందరి మనసులలో నిలిచిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.టి కళ్యాణ్,జూనియర్ అసిస్టెంట్ వినోద్, సాయి, వి.ఆర్.ఓలు చక్రపాణి,కృష్ణ పిళ్ళై,నిరోష, రాజశేఖర్,వీఆర్వో తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శనీయుడు జగ్జీవన్ రామ్



**విశాఖపట్నం, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):** భారత మాజీ ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి రాష్ట్ర కో–ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు ఆదర్శనీయమని అన్నారు.

# ప్రతి విద్యార్థిలో ఓ శాస్త్రవేత్త దాగి ఉన్నాడు

- రవిస్ బ్రిలియంట్ స్కూల్ లో స్పేస్ ఎక్స్ పో
- స్పేస్ ఎక్స్ పో ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):** ప్రతి విద్యార్థిలో దాగి ఉన్న శాస్త్రవేత్తను వెలికి తీయడానికి 'స్పేస్ ఎక్స్ పో' దోహదం చేస్తుందని రాజేంద్రనగర్ శాసన సభ్యుడు టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. భారత అంతరిక్ష పరిశోధన కేంద్రం ప్రపంచంతో పోటీ పడుతుందని, ఆ సంస్థ నేతృత్వంలోని జాతీయ రిమోట్ సెన్సింగ్ సెంటర్ సహకారంతో విద్యార్థులకు అంతరిక్ష పరిశోధనలు ఎలా ఉంటాయో కళ్లకు కట్టడం అభినందనీయమన్నారు. శనివారం కాటేదాన్ శాంతి నగర్ లోని రవిస్ బ్రిలియంట్ స్కూల్ ఆవరణలో జాతీయ రిమోట్ సెన్సింగ్ సెంటర్, కెఐ ల్యాబ్ సహకారంతో ఏర్పాటు చేసిన స్పెస్ ఎక్స్ పో ఆయన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేంట్ పాఠశాలల యాజమాన్య సంఘం అధ్యక్షుడు ఎస్.ఎన్.రెడ్డి, రాజేంద్రనగర్ మండల అధ్యక్షుడు ప్రభాకరాచారి, పాఠశాల వ్యవస్థాపక డైరెక్టర్ ఎస్.ఆర్.కస్తూరి బాయ్, కరస్పాండెంట్ ఎస్.ఆర్. రజినీకాంత్ తదితరులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఎస్ఎల్వీ-1,2,3,4,ఉపగ్రహాలను ఇస్రో విజయవంతంగా ప్రయోగించిదన్నారు. ఆ సంస్థ తయారు చేసిన పలు శాటిలైట్లు దేశానికి ఎంతో ఉపకరిస్తున్నాయన్నారు. చంద్రయాన్ వంటి ప్రయోగం ఇస్రో విజయంతం చేయడం మనందరికి తెలిసిందేనని గుర్తు చేశారు. చంద్రుడు ఎలా ఉంటాడు, అక్కడికి పంపే ఉపగ్రహాల తీరుతెన్నులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ప్రదర్శనలో ఉంచిన నమూనలు ఆలోచింప జేస్తున్నాయని చెప్పారు. అంతకు ముందు ప్రభుత్వ గుర్తింపు పొందిన ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.ఎన్.రెడ్డి, రాజేంద్రనగర్ మండల అధ్యక్షుడు ప్రభాకరాచారి మాట్లాడుతూ బడ్జెట్ పాఠశాలల్లో విద్యార్థులను అన్ని విధాల చైతన్య పరుస్తు విద్యా బోధనలు జరుగుతాయని గుర్తు చేశారు. ఒక సైన్స్ ప్రయోగం చేయాలంటే ఏ విధమైన పరిరకాలు సిద్ధం చేసుకోవాలో, వాటి ద్వారా కలిగే ప్రయోజనాలు ఏమిటో ఈ స్పెస్ ఎక్స్ పో విద్యార్థుల మెదళ్ళలో నాటుకు పోయోలా రవిస్ బ్రిలియంట్ స్కూల్ నిర్వాహకులు కృషి చేయడం అభినందనీయ మన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ గొప్ప సంఘ సంస్కర్త

### రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 05 (నిఘా న్యూస్):** సమ సమాజ స్థాపన కోసం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఎనలేని పోరాటం చేశారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ బాబు జగ్జీవన్ రామ్ ను కొనియాడారు. ఏప్రిల్ 5వ తేదీన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వచయం తిని పురస్కరించుకొని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బుద్వేల్ చౌరస్తా వద్ద,అలాగే ఆరాంఘర్ చౌరస్తా వద్ద ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంటరాని తనాన్ని నిర్మూలించడానికి బాబు జగ్జీవన్ రాం ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బుద్వేల్ అరుంధతి సంక్షేమ సంఘం సభ్యులు, సర్కిల్ 2025 జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులు,మాజీ సభ్యులు,కుల సంఘాల నేతలు,పలు రాజకీయ నేతలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబు జగ్జీవన్ రాం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## జ్యోతిరావు పూలే ఉత్సవాలకు రావాలని విహెచ్ కు ఆహ్వానం



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):** మహాత్మ జ్యోతిరావు పూలే ఉత్సవాలకు రావాలని మాజీ రాజ్యసభ సభ్యుడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు,విహెచ్. హనుమంతరావును కలసి ఆహ్వాన పత్రికను అందజేసి కమిటీ సభ్యులు ఆహ్వానించారు. జయంతోత్సవ కమిటీ అధ్యక్షులు బండారి శంకర్,కృష్ణమాచారి, సత్యనారాయణ ముదిరాజ్, యాదయ్య,అడిగే అర్జున్,బంగిశ్రీను, శంకర్,బబ్లు,సురేష్ తదితరులు ఆహ్వానించిన వారిలో ఉన్నారు.

## సిఎంఆర్ఎఫ్ సద్వినియోగం చేసుకువాలి

### మాజీ కౌన్సిలర్ రామకృష్ణ రెడ్డి



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):** మణికొండ మున్సిపాలిటీ పుప్పాలగూడ గ్రామానికి చెందిన రాజలక్ష్మి గత కొంతకాలంగా అనారోగ్యంతో హాస్పటల్ చికిత్స చేయించుకోగా ఆస్పత్రి ఖర్చులు నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. రాజ్యలక్ష్మికి సిఎం సహాయానిధి నుండి చెక్కు మంజూరు కావడంతో ఎమ్మెల్యే ఆదేశానుసారం శనివారం మాజీ కౌన్సిలర్ రామకృష్ణ రెడ్డి బాధితురాలికి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బుదోళ్ల శ్రీరాములు, నాయకులు విజయ్ రెడ్డి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరి భాగస్వామ్యంతోనే నగర సమగ్రాభివృద్ధి

### మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి



**మేడిపల్లి, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):** పన్నుల వసూళ్లలో మంచి పురోగతి సాధించి రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ కార్పొరేషన్లలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మొదటి స్థానం దక్కించుకున్నది. ఈ ఏడాది రూ.23.72 కోట్లకుగానూ రూ.20.90 కోట్లు వసూలయ్యాయి. దీంతో 88 శాతంతో జిల్లాలో మొదటి స్థానం, కార్పొరేషన్లలో మొదటిస్థానం, రాష్ట్రంలో 10వ స్థానం దక్కించుకుంది. పన్నులు చెల్లించే విషయంలో ప్రజలకు అధికారులు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించారు. ఇందుకోసం ప్రత్యేక చర్యలు సైతం తీసుకున్నారు. దీంతో ఈ ఘనతతో పాటు మంచి పురోగతిని సాధించి గుర్తింపు పొందింది. ఇందులోభాగంగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమీషనర్ అండ్ డైరెక్టర్ డా.శ్రీదేవి చేతులమీదుగా పీర్జాదిగూడ మున్సిపల్ కమీషనర్ త్రిలేశ్వర్ రావు జ్ఞాపికను అందుకున్నారు. నగర ప్రజలందరి భాగస్వామ్యంతోనే ఈ ఘనత దక్కిందని తద్వారా ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంలో దోహదపడుతుందని మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేయడంతో పాటు సకాలంలో ఆస్తిపన్ను చెల్లించి ఆదర్శంగా నిలిపిన ప్రజలందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## నాచారంలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**నాచారం, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):** నాచారం డివిజన్ రాఘవేంద్ర నగర్ లో భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి పురస్కరించుకొని ఉప్పల్ నియోజకవర్గంలో ఛలో నాచారం నినాదంతో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి , నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి హాజరయ్యారు బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ ఒక భారతీయ స్వాతంత్ర్య కార్యకర్త రాజకీయ నాయకుడు, అతను వివిధ శాఖలతో మంత్రిగా పనిచేశాడు. అతను జనవరి 1979 నుండి జూలై 1979 వరకు భారతదేశానికి ఉప ప్రధానమంత్రిగా కూడా పనిచేశాడు దళితవాడల్లో పాఠశాలలో నిర్మించి ప్రతి ఒక్కరు చదువుకోవాలని దళితులకు ముఖ్యంగా చదివే ఆయుధమని బాబు జగ్జీవన్ రామ్ మరెన్నో కార్యక్రమాలు చేపట్టారని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మేడ్చల్ అర్బన్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ, సీనియర్ దళిత నాయకులు మాకుల సంజన్న , రాంబాబు, డివిజన్ దళిత సంఘాల జేఏసీ కన్వీనర్ కరట శ్రీరాము దేవులపల్లి యాదగిరి, మురళి, ఎలా సంతోష్ కుమార్, మహేష్, ప్రసన్నకుమార్, వెంకట్ రెడ్డి, భాస్కర్, అశోక్, నరేష్, మహేష్ యాదవ్, విజయ్, కుంటి రమేష్, డాక్టర్ రమేష్, ప్రమోద్ మహారాజ్, మురళి, హెచ్ ఆర్ మోహన్, ప్రకాష్ రెడ్డి, రఫిక్, జహీర్ పాల్గొన్నారు.

## చింతూరు డిగ్రీ కళాశాలలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**చింతూరు, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):** చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా రాజనీతి శాస్త్రం విభాగాధిపతి అప్పనమ్మ అధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రత్న మాణిక్యం, ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారత దేశానికి ఉప ప్రధాని గా పని చేశారని బాబు జగ్జీవన్ రామ్ కుమార్తె మీరా కుమారి ఈ దేశానికి లోక్ సభ స్పీకర్ గా పని చేసిన ఘనత బాబు జగ్జీవన్ రామ్ కుటుంబ సభ్యులకు కలదని తెలిపారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పుష్పాలంకరణ చేశారు. రాజనీతి శాస్త్ర విభాగాధిపతి యస్. అప్పనమ్మ మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ ప్రభుత్వంలో మొట్ట మొదటి కార్మికశాఖ మంత్రిగా పనిచేసిన మహానీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని తెలిపారు. కళాశాల ప్రాంగణంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రత్న మాణిక్యం విద్యార్థిని విద్యార్థులు బాబు జగ్జీవన్ రామ్ కు నివాళులు అర్పించి మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్.వై.పద్మ,కె.శ్రీదేవి, కె.శ్రీలక్ష్మి, కె.శకుంతల, కె.శైలజ,జి.హారతి,యన్.రమేష్, నాగ రామ్మోహన్ రావు తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాణంలో జగ్జీవన్ రామ్ కీలక పాత్ర



### మంత్రాలయం టౌన్ టిడిపి నాయకులు వరదరాజులు

**కర్నూల్, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):** మండల కేంద్రమైన మంత్రాలయంలో ఘనంగా డా,బాబూ జగ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలు నిర్వహించారు. శనివారం భారత రాజ్యాంగ నిర్మాణంలో జగ్జీవన్ రామ్ ఎంతో కీలక పాత్ర వహించారని మంత్రాలయం టౌన్ టిడిపి నాయకులు వరదరాజ అన్నారు. అలాగే ఆత్మవిశ్వాసం అనే ఆయుధంతో కులం పొరల్ని చేదించుకుంటూ భారతదేశ రాజకీయాలలో అంచలంచలుగా ఎదిగి అట్టడుగు వర్గాల ప్రజల ప్రతినిధిగా అత్యున్నత పార్లమెంటేరియన్ గా పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్న ఏకైక వ్యక్తి డా.బాబూ జగ్జీవన్ రామ్ అని ఆయన కొనియాడారు. అలాగే 1971 డిసెంబర్ 3న బంగ్లాదేశ్ పై పాకిస్తాన్ సైనిక దాడి నేపథ్యంలో 14 రోజులు పాకిస్తాన్ పై భీకర పోరు సాగించి యుద్ధ సమయంలో సైనికులతో కలిసి తిరుగుతూ యుద్ధం పాకిస్తాన్ భూభాగంలో మాత్రమే జరగాలని భారత్ భూభాగంలో కాదని ఉద్బోధిస్తూ సైన్యంలో ఒక సైనికుడిగా మెలిగి పాకిస్తాన్ ను ఓడించి బంగ్లాదేశ్ ఆవిర్భావానికి బాటలు వేసి, భారత్ సైన్యం సాధించిన మొదటి యుద్ధం దళితుడైన జగ్జీవన్ రామ్ నాయకత్వంలో జరిగింది. అర్ధ శతాబ్ద తన రాజకీయ జీవితంలో కేంద్ర మంత్రిగా అనేక శాఖలకు ప్రాతినిధ్యం వహిస్తూఉప ప్రధానిగా దేశానికి సేవలందిస్తూ ససారా లోక్ సభ నియోజకవర్గం నుండి 9 సార్లు ఎన్నికై ఓటమి ఎరుగని ప్రజా నాయకుడిగా దేశ సమగ్రతకు, జాతి సమైక్యతకు అహర్నిశలు శ్రమించిన గొప్ప పోరాటయోదుడని, సమతా వాదిగా పేరు గడిచిన జగ్జీవన్ రామ్ కు భారత ప్రభుత్వం భారతరత్న,బిరుదును ప్రధానం చేయాలని డిమాండ్ చేశారు. అయితే కేవలం జగజీవన్ రావ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక కులం వారుగా చూడడం దౌర్భాగ్యం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అశోక్ రెడ్డి, డిసి తిమ్మప్ప, ఆర్కే రఘు, రాజు, ఎంపీటీసీ వెంకటేశు, మెడికల్ తిన్న రాము, చెట్నేపల్లి నాగేష్, ఈర్మియ, తాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## 1977 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**మేడ్చల్, ఏప్రిల్ 5(నిఘా న్యూస్):** మేడ్చల్ జిల్లా పరిషత్ పాఠశాల 1977 సంవత్సరం 10వ తరగతి పూర్వ విద్యార్థులు 48 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యను బోధించిన గురువులకు సన్మానం చేశారు. 48 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం చాలా సంతోషకమని పలువురు విద్యార్థులు అభిప్రాయపడ్డారు. తమ పూర్వపు జ్ఞాపకాలను చెప్పుకొని చాలా సంతోషం వ్యక్తం చేశారు. సాంస్కృత పాటలతో ద్యాన్సులతో అలరించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ 48 సంవత్సరాల తామంతా కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఆనాటి జ్ఞాపకాలు,ఆనాటి గురువుల మర్యాదలు తమకు చెప్పినా విద్యాబుద్ధులు తోనే మేమందరము ఈరోజు ఉన్నత స్థితిలో ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరేశం, రామచందర్, రవీందర్ చారి,మంజుల, శ్రీశైలం గౌడ్, లక్ష్మారెడ్డి, డివి నాగేందర్, తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇల్లందులో శ్రీరామ నవమికి ఏర్పాట్లు



**ఇల్లందు, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):** ఇల్లందు పట్టణంలోని స్థానిక 18 వ వార్డు ఎల్లన గ్రౌండ్ సమీపంలో గల ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించేందుకు శనివారం అన్ని ఏర్పాట్లను కమిటీ సభ్యులు సర్వసిద్ధం చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ మండల, పట్టణ అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కళ్యాణ కార్యక్రమానికి వ్యాపారస్తులు, పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని తిలకించి, తీర్థ ప్రసాదాలు తీసుకోవాలని, అనంతరం అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘం అధ్యక్షుడు నరేంద్రుల అను, జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, కండె రమేష్, యెలుగూరి మధుబాబు,వాసవి క్లబ్ అధ్యక్షుడు భోనగిరి రవి కిరణ్, సత్యందర్ నాగరాజు, గంధే సురేష్, సైఫా రాజశేఖర్, చంద భద్రం, గౌరిశెట్టి పురుషోత్తం, కొప్పురావూరి భాస్కర్ రావు, మేడ రాకేష్, రామిడి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే అడ్లూరి



**ధర్మపురి, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం కార్యక్రమంలో భాగంగా ధర్మారం మండలం ధర్మారం, పత్తిపాక, నర్సింగాపూర్ గ్రామాలలో రేషన్ కార్డుల లబ్ధిదారులకు ప్రభుత్వ విప్,ధర్మపురి శాసనసభ్యులు అధికారులతో కలిసి సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సన్నబియ్యం తినాలన్న ఉద్దేశంతోనే సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం చేపట్టడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు ఇచ్చిన హామీలలో ప్రతి ఒక్క పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని అన్నారు. కొంత ఆలస్యం జరుగుతుందన్న మాట వాస్తవమే కానీ తప్పకుండా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. పత్తిపాకలో ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహం వద్ద హైమాస్ లైట్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. మండలంలో ని భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వ భూమి త్వరలో పంపిణీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రూప్ల నాయక్, తహసిల్దార్ ఎండి వకీల్, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ వరలక్ష్మి, మాజీ ఏఎంసీ చైర్మన్ కొత్త నరసింహులు, మాజీ ఎంపీపీ కొడారి అంజయ్య, యూత్ అధ్యక్షులు సోగల తిరుపతి, డైరెక్టర్ గంధం మహిపాల్, మాజీ ఎంపీటీసీ అజయ్ పాల్ రెడ్డి, నాయకులు బద్దం నరసింహారెడ్డి, ఎదుల్ల. అంజయ్య, డీలర్ల సంఘం అధ్యక్షులు దొనకేని తిరుపతి గౌడ్, డీలర్లు బద్దం మోహన్ రెడ్డి, జంబుల రమేష్, సంజీవరెడ్డి, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## బిఎస్పి రాష్ట్ర అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

### వరంగల్ జిల్లా అధ్యక్షులు నాగరాజు

**వరంగల్, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):** తెలంగాణ బహుజన సిద్ధాంతకర్త తన రాజకీయ శిక్షణ తరగతుల ద్వారా రాష్ట్రంలో అనేక మంది బహుజన్ సమాజ్ పార్టీ నాయకులను తయారు చేసినటువంటి గొప్ప వ్యక్తి బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ పుట్టినరోజు సందర్భంగా వరంగల్ జిల్లా అధ్యక్షులు నాగరాజ్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బస్కే నాగరాజ్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను అనిల్ కుమార్ జిల్లా కార్యదర్శి వస్కుల ప్రవీణ్ వర్ధన్నపేట ఇంచార్జ్ బరుపట్ల నవీన్ ప్రధాన కార్యదర్శి రాంబాబు వరంగల్ మండల అధ్యక్షులు జన్ను మనోహర్ తదితర నాయకులు పాల్గొన్నారు.



డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా గోల్నాక చౌరస్తాలోని ఆయన విగ్రహానికి డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య గౌడ్ పూలమాలవేసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేశానికి, బడుగు బలహీన వర్గాలు,దళితుల అభివృద్ధికి బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలను కార్పొరేటర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకుడు మహేందర్, ఆర్ఎస్ మహేష్, రెడ్డపాక రాము, భూపతి లక్ష్మణ్, రఫిక్, ఆర్కే బాబు, గోపాల్, మల్లేష్ గౌడ్, మహేష్, అరవింద్, సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

*-గోల్నాక, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):*

## కోరుమానుపల్లెలో నారాయణస్వామి విగ్రహ ప్రతిష్ట



**కొలిమిగుండ్ల, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్)::** కొలిమిగుండ్ల మండలంలోని కోరుమానుపల్లెలో గుండం అభయాంజనేయ స్వామి వద్ద దక్షిణామూర్తి, నవగ్రహాలు, అశ్వత్త నారాయణస్వామి విగ్రహాలను ప్రతిష్ట చేసి 41 రోజులు పూర్తి అయిన సందర్భంగా శనివారం పెద్ద ఎత్తున హోమం పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాలను ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు. ఈ హోమం పూజలో ముఖ్యఅతిథిగా ఇటిక్యాల బాలిరెడ్డి కుటుంబ సభ్యులు, కాటసాని శివరామిరెడ్డి కుటుంబ సభ్యులు, కొండయ్య గౌడ్, ఇంకా తదితర భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జగ్జీవన్ రామ్ ఆశయాలను యువత సాధించాలి

### రాష్ట్ర సిపిఎస్ ఎంప్లాయిస్, తితిదే ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు చీర్ల



**తిరుపతి, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):** బాబూజీగా ప్రసిద్ధి చెంది, భారతీయ స్వాతంత్ర్య ఉద్యమ కార్యకర్తగా రాజకీయ నాయకుడిగా 30 సంవత్సరాలకు పైగా వివిధ శాఖలతో మంత్రిగా ఉప ప్రధాని గా పనిచేసిన గొప్ప నాయకులు డాక్టర్, బాబు జగ్జీవన్ రామ్. ఆయన 118 వ జయంతి సందర్భంగా విగ్రహానికి గజమాలతో ఘనంగా నివాళులు అర్పించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు, తితిదే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చీర్ల కిరణ్, ప్రధాన కార్యదర్శి శ్రీహరి చౌదరి, కోశాధికారి గుంటూరు రేఖ, డిప్యూటీ సెక్రటరీ ధరణి కుమార్, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రూపు వన్ ర్యాంకర్ ను సత్కరించిన మంత్రి సురేఖ



**వరంగల్, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన టీజీపీఎస్సీ గ్రూప్ వన్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో 9 వ ర్యాంక్ మల్టీ జోన్-1 లో 3వ ర్యాంక్ సాధించిన కుమారి కుడికాల భవ్యను మంత్రి కొండా సురేఖని శనివారం కలవడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి, భవ్య, గ్రూప్ వన్ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితం సాధించినందుకు ప్రోత్సాహకంగా శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద , జాయింట్ కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ భవ్యను అభినందించారు.

## గమ్యం విద్యాసంస్థల 14వ వార్షికోత్సవం



**పెదపూడి, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):** గమ్యం విద్యాసంస్థల లక్ష్యం విద్యార్థి సర్వతోముఖాభివృద్ధిని గమ్యం విద్యాసంస్థల అధినేత కర్రి శివారెడ్డి అన్నారు. శుక్రవారం గమ్యం విద్యాసంస్థల 14వ వార్షికోత్సవాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. అనంతరం గమ్యం విద్యాసంస్థల అధినేత కర్రి శివారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే గమ్యం లక్ష్యమని అందులో భాగంగానే తమ విద్యాసంస్థలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.ముఖ్య అతిథులుడాక్టర్ ఏపీజే విణు, వై శివప్రసాద్ డాక్టర్ కే సునీల్ కుమార్ రెడ్డి, డాక్టర్ కే సునీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఆధునిక ప్రపంచంలోవిద్యార్థుల తల్లిదండ్రులు తమ కుటుంబ సభ్యులతో ఎక్కువ సమయం గడపడం ద్వారా విలువలతో కూడిన యువతను రాబోయే తరాలకు అందించిన వారు అవుతామని అన్నారు. అనంతరం జాతీయ అంతర్జాతీయ విద్యారంగంలో క్రీడారంగంలో పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన గమ్యం విద్యార్థిని విద్యార్థులకు గోల్డ్ సిల్వర్ మెడల్స్ సుప్రశంసా పత్రాలను జ్ఞాపకలను కర్రి సత్యనారాయణ రెడ్డి, కర్రిసుబ్బిరెడ్డి,కర్రి అన్వేష్ రెడ్డి,అతిధులు బహుమతులు అందజేశారు. గమ్యం రాజమహేంద్రవరం, జి మామిడాడ విద్యార్థినీ విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# బాబు జగ్జీవన్ రామ్ కు మేడ్చల్ అదనపు కలెక్టర్ నివాళులు



**శామీర్ పేట, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):** దళితుల అభ్యుదయానికి నిరంతరం కృషి చేసిన సంఘసంస్కర్త భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి కొనియాడారు శనివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నర్సాపూర్ క్రాస్ రోడ్ బాలానగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యతిథిగా విచ్చేసి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి సమ సమాజ స్థాపనకు జీవితకాలం శ్రమించిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. దేశానికి ఆయన చేసిన సేవలను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. 40 సంవత్సరాలు సుదీర్ఘంగా పార్లమెంటులో శాసనసభలో వివిధ హోదాలలో పని చేసి బడుగుల జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు తన సేవలను అందించారని అన్నారు. రాజ్యాంగం లోని చట్టాలను సవరణలను హక్కులను బడుగు బలహీన వర్గ ప్రజల అభివృద్ధికి ఉపయోగించిన మహనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రభుత్వం అందించే ప్రోత్సాహక చెక్కులను అదనపు కలెక్టర్ అందజేశారు. దళితుల అభ్యున్నతికి కృషిచేసిన వారికి దళిత రత్న అవార్డులు అదనపు కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ఆలపించిన పాటలు అందరినీ ఎంతగానో ఆహ్లాద పరిచాయి. శ్రీ వెంకటేశ్వర నృత్య నికేతన్ ఆధ్వర్యంలో ప్రతిభా గౌడ్ అధ్యక్షతన చిన్నారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. మల్కాజ్గిరి జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖధికారి వినోద్ కుమార్ అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్యాంప్రకాష్, బాలానగర్ ఏసిపి, షెడ్యూల్ కులాల వివిధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### సన్న బియ్యం పంపిణీలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శనివారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రంలో రేషన్ షాప్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ప్రతి పేదవాడు సంతోషంగా ఉండాలనేది ప్రజా ప్రభుత్వం ఉద్దేశమని అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయలేని విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజలు సంతోషంగా ఉండాలని సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారని తెలిపారు. నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం ద్వారా 3 లక్షలవరకు స్వయం ఉపాధి కల్పించడం కోసం రుణాలను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంతరెడ్డి, డి ఎస్ ఓ శ్రీనివాసరావు, తహసిల్దార్ సుదర్శన్ రెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల, మున్సిపల్ అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి

### ఘనంగా నివాళులు అర్పించిన సామాజిక ప్రజా సంఘాల ఐక్యవేదిక



**వలిగొండ, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):** వలిగొండ పట్టణ కేంద్రంలో భారత దేశ మాజీ ఉప ప్రధాని సామాజిక ఉద్యమాల నాయకులు బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేద్దామని సామాజిక ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు. బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా శనివారం మండల కేంద్రంతో పాటు పొద్దుటూరు వేములకొండ గ్రామాల్లో వారి విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ భారతదేశానికి ఉప ప్రధానిగా, వివిధ శాఖల మంత్రిగా పనిచేశారని వారు నిర్వహించిన మంత్రి పదవులలో నిమ్నవర్గాలకు అట్టడుగు వర్గాల పేదలకు లబ్ధి చేకూర్చే విధంగా అనేక పథకాలను రూపొందించి అమలు చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక ప్రజాసంఘాల ఐక్యవేదిక మండల నాయకులు సిర్పంగి స్వామి, దుబ్బ దానయ్య, సాయిని యాదగిరి,సంగిశెట్టి క్రిస్టఫర్, శీలం స్వామి,రాపోలు పవన్ కుమార్,బట్టు ఎల్లయ్య,పల్లెర్ల రామచందర్, కూచిమల్ల నగేష్,సలిగంజి బిక్షపతి, జోగు అంజయ్య,నానచర్ల రమేష్,కొండూరు సత్తయ్య, పోలేపాక మత్స్యగిరి, సుద్దాల సాయికుమార్, సలబద్రి మహేందర్,కాడిగళ్ళ లింగయ్య,పల్లెర్ల మధు, భాస్కర్,పోలేపాక చెమ్మయ్య, బోడ బాలయ్య,కాడిగళ్ల రాకేష్, వల్లమల్ల మచ్చగిరి, జక్కల మచ్చగిరి, తదితరులు పాల్గొన్నారు.

## జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం: పిట్టల



**మల్కాజిగిరి, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):** దేశ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయ మని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అభిమాని, సోషల్ వర్కర్ పిట్టల నాగ రాజు అన్నారు. శనివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వినాయక్ నగర్ 137 డివిజన్ పరిధిలోని డాక్టర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్ర హానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా పిట్టల నాగరాజు మాట్లాడుతూ... మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రాం దళితులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు కొనియాడదగినవన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపు నిచ్చారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు ఆదేశాల మేరకు తాను నేడు ఈ కార్యక్రమాన్ని చేపట్టానని ఆయన చెప్పారు. నిరంతరం ప్రజా సేవలో నిమగ్నమైన 'మైనంపల్లి హన్మంతరావు' సేవా కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకుని తాను ముందుకు వెళుతున్నానని నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పిట్టల శ్రీనివాస్, పాండు రంగాచారి, బాలాజీ నేత, మధు, అనిల్ వంశీ, సందీప్, నరేందర్, కృష్ణ, అర్వ రాజు, చంద్ర కాంత్, సూర్యప్రతాప్, పీ ఎన్ ఆర్ గ్రూప్ సభ్యులు పాల్గొ న్నారు.

## వెంకటాపురంలో కాంగ్రెస్ నాయకుల పాదయాత్ర

### బాబు జగ్జీవన్ రామ్ కు ఘన నివాళులు



**అల్వాల్, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):** నాటి సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరగని కృషి చేసిన సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ అని పలువురు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాలు మేరకు అల్వాల్ సర్కిల్ వెంకటాపురం డివిజన్ పరిధిలో కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల ప్రజలు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగడం కోసం ఎంతో కృషి చేశారని తెలిపారు. ఆయా వర్గాలకి చెందిన ప్రజలు, ఉన్నత వర్గాలతో సమానంగా అన్ని రంగాల్లో ముందుండాలని వారి సంక్షేమానికి కృషి చేసిన వ్యక్తి జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్ , అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ 'ఎ' బ్లాక్ ప్రెసిడెంట్ నిమ్మా అశోక్, ఇన్‌చార్జ్ లక్ష్మి కాంత్, సీనియర్ నాయకుడు చంద్రశేఖర్, అన్ని డివిజన్ ల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు బాబు జగ్జీవన్ రామ్

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):** దేశంలో సమసమాజ స్థాపనకు కృషి చేసిన స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నేటి తరానికి ఆదర్శప్రాయుడని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని శనివారం పటాన్చెరు పట్టణంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ప్రజలందరూ బాపూజీ అని ప్రేమగా పిలుచుకునే బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సంగ్రామం తో పాటు, తదనంతరం ఏర్పడిన ప్రభుత్వాలలో మంత్రిగా పనిచేసి ఉత్తమ పరిపాలనదక్షుడిగా ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. ప్రధానంగా దేశంలోని షెడ్యూలు కులాలు, అనగారిన బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. నేటితరం యువతరానికి, ప్రజా ప్రతినిధులకు జగ్జీవన్ రామ్ ఆదర్శప్రాయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కొమరగూడెం వెంకటేష్, రుద్రారం శంకర్, అఫ్జల్, దళిత సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**మొవ్వ, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):** భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి వేడుకలు పామర్రు నియోజకవర్గం అయ్యంకి లో ఘనంగా జరిగాయి. పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, కృష్ణాజిల్లా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, కూటమి నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.




దివంగత బాబు జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం 136 డివిజన్ కాంగ్రెస్ నాయకులు నేరెడ్మేట్ చౌరస్తా లోని జగజ్జీవన్ రామ్ విగ్రహానికి, అలాగే జేజే నగర్ లోని ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా జగజ్జీవన్ రామ్ చేసిన సేవలను వారు స్మరించుకున్నారు. కార్యక్రమంలో ఎక్స్ కౌన్సిలర్ ఎస్ ఆర్ ప్రసాద్, ఇందిరా, ప్రియదర్శిని, చంద్రశేఖర్, యాదగిరి, రాజలింగం, కుట్టి శీను, రాఘవన్, యాది, ప్రభ, మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

*-మల్కాజ్గిరి, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):*

## అంబర్ పేట ఫ్లైఓవర్ కు జగ్జీవన్ రామ్ పేరు పెట్టాలి

### నేతకాని మహర్ ఐక్యవేదిక జాతీయ అధ్యక్షుడు బోర్లకుంట



**అంబర్ పేట, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):** నూతనంగా నిర్మించిన అంబర్ పేట ఫ్లైఓవర్ బ్రిడ్జికి భారత మాజీ ఉప ప్రధాని దివంగత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ పేరును పెట్టాలని సామాజికవేత్త, నేతకాని మహర్ ఐక్యవేదిక జాతీయ అధ్యక్షుడు బోర్లకుంట దీపక్ కుమార్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. దివంగత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని గోల్నాక చౌరస్తాలోని ఆయన విగ్రహానికి దీపక్ కుమార్ పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిలు చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ మహేష్, రెడ్డపాక రాము, ఆర్కే బాబు, భూపతి లక్ష్మణ్, డిఎన్ నర్సింగ్ రావు, శేషు తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి కాలనీల సమగ్రాభివృద్ధికి కృషి

### శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):** శేరిలింగంపల్లి డివిజన్ లోని రైల్ విహార్ కాలనీలో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు పనులను సంబంధిత జిహెచ్ఎంసీ అధికారులతో కలిసి పాదయాత్ర చేసి పరిశీలించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. అనంతరం నూతన సీసీ రోడ్డును ప్రారంభించారు. మిగిలిన అంతర్గత సీసీ రోడ్లను స్థానికవాసులకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన డ్రైనేజీ పనులను పూర్తి చేసి, సీసీ రోడ్డు పనులను ప్రారంభించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ భాస్కర్, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, రైల్ విహార్ కాలనీ అసోసియేషన్ శ్రీనివాస రావు, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, కామేశ్వర రావు, వెంకటరమణ, బలరామ్, సురేష్, శ్రీనివాస్, బాబురావు, మణి, ఈశ్వర్ రావు, వినయ్ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ యజమానులు డ్రైవర్లకు అవగాహన

### ముస్తాబాద్ ఎస్సై గణేష్

**ముస్తాబాద్ఐం, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో ట్రాక్టర్ యజమానులకు అలాగే డ్రైవర్లకు ఎస్సై గణేష్ శనివారం సాయంత్రం అవగాహన సమావేశం నిర్వహించారు. డ్రైవర్లు లైసెన్సులు లేకుండా వాహనాలు నడపరాదని సూచించారు.వాహనాలకు సరైన పత్రాలు కలిగి ఉండాలని,ట్రాక్టర్ ఇంజన్ అలాగే ట్రాలీలకు రిజిస్ట్రేషన్ చేయబడిన సరైన నంబరు ఉండాలని ఎస్సై గణేష్ పేర్కొన్నారు.మద్యం సేవించి గాని నిర్లక్ష్యంగా గాని వాహనాలు నడప రాదని డ్రైవర్లకు తెలిపారు.అలాగే ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.మీ పై మీ కుటుంబం ఆధారపడి ఉంటుంది. కావున జాగ్రత్తగా వాహనాలు నడుపుతూ ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులకు సహకరించాలని కోరారు.

# త్వరలో జైలుకు మాజీ మంత్రి రోజా..!

- రోజా అరెస్టుకు వారెంట్ చాలు, దమ్ము అవసరం లేదు
- జగన్ వీకెండ్ పొలిటీషియన్
- వైసీపీ నేతలకు శాప్ ఛైర్మన్ సవాల్

**తిరుపతి, ఏప్రిల్ 5(నిఘా న్యూస్):** అమ్మా రోజా నిన్ను అరెస్టు చేయడానికి దమ్ము అవసరం లేదు వారెంట్ ఉంటే సరిపోతుంది. దమ్ముంటే అరెస్టు చేసుకో అని పదేపదే నువ్వు ప్రగల్భాలు పలకాల్సిన పనిలేదు. కొంచెం ఓపికపట్టు మంత్రిగా నువ్వెంత అవినీతికి పాల్పడ్డావో ఆధారాలతోసహా చిట్టా సిద్ధమవుతోందని మాజీమంత్రి రోజాను ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు హెచ్చరించారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి రోజాపై శాప్ ఛైర్మన్ ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదప్రజలు, పేద క్రీడాకారుల సొమ్మును అక్రమంగా కాజేసి దమ్ముంటే అరెస్టు చేసుకోమంటే నువ్వు చేసిన తప్పులు సరైపోతాయనుకుంటున్నావా అంటూ ఘాటుగా విమర్శించారు. మేము ఆధారాలు చూపిస్తున్నాం కదా దమ్ముంటే నువ్వు తప్పు చేయలేదని ఆధారాలు చూపించాలని సవాల్ చేశారు. రోజా మోసం చేసింది కేవలం ఒక్కరో ఇద్దరో కాదని, ఒలింపిక్స్‌లో రాణించాలనుకుని తపనపడే క్రీడాకారులకు చెందిన రూ.119కోట్లను కాజేశారన్నారు, త్వరలోనే శ్రీకృష్ణ జన్మస్థానానికి కచ్చితంగా వెళ్తావని, నోరేసుకుని రంకెలేస్తే భయపడేవారెవరూ ఇక్కడ లేరని, నీ నోటి దురుసు కారణంగా జగన్ 11సీట్లకు పరిమితమయ్యారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుని ఏకవచనంతో మాట్లాడితే సహించే ప్రసక్తే లేదని, సజ్జల, లేదంటే తాడేపల్లి ప్యాలెస్ నుంచి వచ్చే స్క్రిప్ట్ చదివేస్తే నమ్మే స్థితిలో రాష్ట్ర ప్రజలెవరూలేరని మండిపడ్డారు. నిన్ను అరెస్టు చేయడానికి దమ్ము, మగతనం అవసరం లేదని నువ్వు చేసిన అవినీతికి సంబంధించి ఆధారాలు చాలన్నారు. తిరుపతి వైసీపీలో పగటివేషగాళ్లు ఎక్కువయ్యారని, గత రెండు నెలల నుంచి రాష్ట్రం ఏదో అయిపోతుందన్నట్లు వీరంగం చేస్తున్నారన్నారు. మొన్న జరిగిన ఎన్నికల్లో పోటీ చేసి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి అరణి శ్రీనివాసులుపై చిత్తుగా ఓడిపోయారన్నారు. కూటమి ప్రభుత్వం ఎప్పుడు కరెంటు చార్జీలు పెంచిందో చర్చకు మీరు



సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. మా దగ్గర పూర్తి ఆధారాలున్నాయని, అసెంబ్లీ సాక్షిగా మీ ఎమ్మెల్సీలు అడిగితేనే మా విద్యాశాఖమంత్రి కరెంటు చార్జీలు పెంచబోమని స్పష్టంగా చెప్పిన సంగతి మీకు తెలియదా అంటూ విమర్శలు గుప్పించారు.

మీ దరిద్రపు పాలనలో ఏయే సంవత్సరాల్లో అడ్డదిడ్డంగా విద్యుత్ ఛార్జీలు పెంచారో మా దగ్గర పూర్తి ఆధారాలున్నాయన్నారు. మీ పిల్ల చేష్టలు, బెదిరింపులు మీ దగ్గరే పెట్టుకోవాలన్నారు. తిరుపతిలో మీరు చేసినన్ని అకృత్యాలు, అక్రమాలు, కబ్జాలకు లెక్కేలేదన్నారు. తిరుపతి యువతను గంజాయి,డ్రగ్స్‌కు బానిస చేయడమే అభినయ్‌రెడ్డి పన్నాగమని, తిరుపతిలో క్రీడాకారులను లేకుండా చేయడానికి కుట్ర చేస్తున్నారన్నారు. మున్సిపాలిటీ, రెవెన్యూ, లాండ్ ఆర్డర్ సమర్థవంతంగా వైసీపీ అరాచకాలపై ఉక్కుపాదం మోపాలన్నారు. టీడీఆర్ బాండ్ల కుంభకోణంపై కూడా పూర్తిస్థాయి విచారణ జరిపించి చర్యలు చేపట్టాలని కోరారు.



## కళ్యాణ మండపాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నాని

### శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే

**చంద్రగిరి, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పెద్దగోర్పాడు గ్రామంలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో స్వామి వారికి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని శనివారం పట్టు వస్త్రాలు సమర్పించారు.గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే పులివర్తి నానికి పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజలో పాల్గొని,స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ సమీపంలోని నూతన కోదండరామస్వామి కళ్యాణ మండపాన్ని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, స్థానికుల సమక్షంలో ప్రారంభించారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం

### ఏర్పాట్లపై మున్సిపల్ అధ్యక్షురాలు జల్లి శైలజ సమీక్ష



**మేడ్చల్, ఏప్రిల్ 5(నిఘా న్యూస్):** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో అన్ని బూత్ లలో బిజెపి జండా ఆవిష్కరించి,ఘనంగా నిర్వహించాలని మేడ్చల్ మున్సిపల్ బిజెపి అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్ తెలిపారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ ఇచ్చిన కార్యక్రమాలు వారం రోజులపాటు అన్ని బూతులలో తప్పనిసరిగా నిర్వహించి పార్టీ ప్రజలకు చేస్తున్న పనుల గురించి వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు పట్లోల విక్రమ్ రెడ్డి,అమరం మోహన్ రెడ్డి, రామన్నగారి శ్రీనివాస్ గౌడ్,కిషన్ రావు,పాతూరి సుధాకర్ రెడ్డి, మేడ్చల్ మాజీ సర్పంచ్ మురళీధర్ గుప్త,మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పాతూరి ప్రభాకర్ రెడ్డి,జగన్ గౌడ్,కానుకంటి వంశీ విజయ్ వంజరి,సర్వేశ్వర రెడ్డి,జకట ప్రేమ్ దాస్,లవంగ శ్రీకాంత్, అవినాష్ చారీ,మైసరి రాజు వంజరి, చేర్వు కొమ్ము శ్రీనివాస్ గౌడ్, మల్లాది హేమలత రెడ్డి,కృష్ణప్రియ మల్లారెడ్డి, పుష్ప మల్లారెడ్డి, రాగం అర్జున్, రాఘవ రెడ్డి,సందీప్ యాదవ్, సాకరబోయిన వెంకటేష్, మామిళ్ళ నర్సింగ్ రావు,మహేష్ గౌలికర్, బొజ్జ వంశీ రెడ్డి,సతీష్ మిశ్రా,విశ్వజిత్ గౌడ్,బాబు గౌడ్,రతన్ రాథోడ్, శ్రీపాల రెడ్డి,నర్సింగ్,ధాత్రిక లక్ష్మణ్,విజయ్,ఈశ్వర్ కురుమ,దగ్గు రాజు అర్జున్, జాకట బాబు రాజు తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు సంస్మరణ సభలో పాల్గొన్న కవిత

### ఎండిన పంట పొలాల పరిశీలన



**టేకుల సోమారం, ఏప్రిల్ 5(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం టేకులసోమారం ఎం ఎం ఎస్ ఫంక్షన్ హాల్ లో కీర్తిశేషులు గూడూరు మోహన్ రెడ్డి సంస్మరణ సభలో పాల్గొన్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎదుల్ల గూడెం గ్రామానికి మూసి బీమలింగం దగ్గెర లిఫ్టును పరిశీలించారు. అలాగే టేకులసోమారం గ్రామంలో ఎండి పోయిన వరిసేనును పరిశీలించారు. వారు మాట్లాడుతూ తక్షణమే రైతులకు నష్టపరిహారం కట్టించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పైళ్ళ శేఖర్ రెడ్డి మాజీ భువనగిరి శాసనసభ్యులు, కంచర్ల రామకృష్ణా రెడ్డి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవ సాయంతో రైతన్నకు ఆదాయం



**బెల్లంకొండ, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):** ప్రకృతి వ్యవసాయ విధానంలో పంటలను సాగు చేస్తూ అంతర పంటలు వేయటం ద్వారా రైతన్నలకు ఆదాయంతో పాటు భూమికి కావలసిన సూక్ష్మ పోషకాలు వృద్ధి చెంది భూమి ఆరోగ్యంగా ఉంటుందని మండల మండల బీసీ సెల్ అధ్యక్షులు గుంజ గంగారావు, ఆనంద్ అన్నారు. శనివారం మండలంలోని చంద్రాజుపాలెం రైతు సేవా కేంద్రం నందు గ్రామంలోని ప్రకృతి వ్యవసాయ విభాగంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా 2025-26 వ సంవత్సరంలో ప్రతి ఒక్క రైతు భూమి, విస్తీర్ణం, పంటలు, పాడి పశువులు వివరాలను సిబ్బందికి తెలియజేయాలని గ్రామస్తులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని మహిళా సంఘాల ద్వారా ప్రకృతి వ్యవసాయం ముందుకు తీసుకు వెళ్లేలా సిబ్బంది కృషి చేయాలని, అదేవిధంగా గ్రామంలో ఎన్‌పిఎం షాపులో ఘనజీవామృతం, కషాయాలు రైతులందరికీ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎం పి ఎల్ పవన్ కుమార్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విభాగంలో భాగంగా ప్రజల భాగస్వామ్యంతో, అనుబంధ శాఖలతో కలిసి ప్రకృతి వ్యవసాయం ముందుకు తీసుకెళ్లేందుకు సిబ్బంది గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పిస్తున్నారని, అదేవిధంగా ప్రతి ఒక్క రైతు వారికి భూమిలో మొత్తం విస్తీర్ణంలో( పీఎండిఎస్) భూమిలో సాగు చేయాలన్నారు.మిరప వరి ప్రతి, ప్రధాన పంటలకు ముందుగాను ఒక ఎకరాకు 500 కేజీల ఘన జీవామృతం చల్లి ప్రధాన పంటతో పాటు పలు అంతర్ పంటలు వేయటం ద్వారా రైతుకు అదనపు ఆదాయం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ,ఎం పి ఎల్ పవన్ కుమార్,పార్లమెంట్ బీసీ మెంబర్ ఓర్చు ఆనంద్ బాబు, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఓర్చు రాంబాబు, తమ్మిశెట్టి వెంకటగిరి ఎంప్టీ అనంతలక్ష్మి గ్రామ రైతులు పాల్గొన్నారు.

# సంత స్థలంపై హైకోర్టు అడ్వకేట్ కమీషన్ విచారణ

### సంత నిర్వహణపై వ్యాపారస్తులు, ప్రజల నుండి సాక్ష్యాలు సేకరణ

### విచారణ అంశాలను హైకోర్టుకు సమర్థిస్తానన్న అమృత రావు



**పెబ్బేరు, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):** పెబ్బేరు పట్టణానికి ఆర్థిక వనరుగా ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ భూమి అయిన సంత స్థలంపై గత కొన్నేళ్లుగా వివాదం నడుస్తున్న విషయం విదితమే. అయితే ఆలయ పూజారులు సంత స్థలంలో సంత నడపవద్దని పిటిషన్ వేయగా పూజారులకు అనుకూలంగా హైకోర్టు తీర్పు వెలువరించింది. ఈ నేపథ్యంలో సంత కాంట్రాక్టర్లకు నోటీసులు కూడా అందాయి. కోర్టులో కేసు నడుస్తున్నా కూడా సంత యథావిధిగా నడుస్తుండటంతో హైకోర్టు తమ అడ్వకేట్ కమీషన్ అమృతరావును విచారణ నిమిత్తం శనివారం పెబ్బేరు సంతకు పంపింది. ఈ సందర్భంగా ఆయన పెబ్బేరు తహసీల్దారు లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డిలతో కలిసి సంతలో పర్యటించారు. ఆయన సంత మొత్తం తిరుగుతూ సంతకు వచ్చిన వ్యాపారులు, ప్రజలతో మాట్లాడారు. సంత ఎన్ని సంవత్సరాల నుంచి జరుగుతుంది. ఎక్కడెక్కడ నుంచి ఇక్కడ వ్యాపారాలు చేసుకోవడానికి వస్తారు. సంత ఆదాయం, కాంట్రాక్టర్లు టాక్స్ చేస్తున్నారు. ఏయే వాటికి ఎంతెంత వసూలూ చేస్తున్నారు. సంతపై ఆధారపడి ఎంత మంది జీవనోపాధి పొందుతున్నారనే విషయాలపై ఆరా తీశారు. విచారణలో తెలిసిన వివిధ అంశాలపై నివేదిక తయారు చేసి హైకోర్టులో సమర్పిస్తామని అడ్వకేట్ కమీషన్ అమృతరావు అధికారులతో చెప్పారు. కార్యక్రమంలో ఆర్ఐ రాఘవేంద్ర, మున్సిపల్ మేనేజర్ గణేష్ బాబు, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్, కౌన్సిలర్లు కర్రె స్వామి, చిన్న ఎల్లా రెడ్డి, సంత కాంట్రాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.



## జగ్జీవన్ రామ్‌కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే చింతా

**సంగారెడ్డి, ఏప్రిల్ 5(నిఘా న్యూస్):** సమానత్వం కోసం. నిరంతరం పోరాడిన మహా యోధుడు బాబు జగ్జీవన్ రామ్ అని స్థానిక ఏమ్మెల్యే చింతా ప్రభాకర్ పేర్కొన్నారు. శనివారం సంగారెడ్డి సదశివపేటలో బాబు జగ్జీజీవన్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ చింతా గోపాల్, శివరాజ్ పాటిల్, పట్టణ ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం, మాజీ కౌన్సిలర్లు కంది ఇంద్ర మోహన్ గౌడ్, ఆకుల శివ కుమార్, సాతాని శ్రీశైలం, మోబిన్ మోయుద్దిన్, నసీరుద్దీన్, శ్రీనివాస్ నాయక్, ప్రకాష్ చౌదరి, విద్యాసాగర్ రెడ్డి, చౌదరి ప్రకాష్, నల్ల సత్యనారాయణ గౌడ్, బోడపల్లి అవనీష్, విజయ్ కుమార్, బీజ్జలా సాయి, వాధోని రాజు భరాడి శివ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలప్పుడే కిషన్ రెడ్డికి శ్రీరాముడు గుర్తుకు వస్తాడు

### యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటం అనిల్ కుమార్



**అంబర్‌పేట, ఏప్రిల్ 5(నిఘా న్యూస్):** ఎన్నికలప్పుడే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి శ్రీరాముడు గుర్తుకొస్తాడని యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటం అనిల్ కుమార్ ఆరోపించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 2024లో జరిగిన పార్లమెంట్ ఎన్నికలకు వారం రోజుల ముందు శ్రీ రామనవమి పండుగ వచ్చిందని ఆయన గుర్తు చేశారు. ఆ సమయంలో ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి బిజెపి అభ్యర్థి కిషన్ రెడ్డి ప్రతి గడపకు శ్రీరాముని చిత్రపటాలు, కాషాయ జండాలను పంచి పెట్టారని తెలిపారు. ఎన్నికల్లో గెలవాలని కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి కిషన్ రెడ్డి జెండాలను చిత్రపటాలను పంచిన కిషన్ రెడ్డి, ఈసారి శ్రీరామనవమి సందర్భంగా ఎందుకు వాటిని పంచలేదని అనిల్ కుమార్ ప్రశ్నించారు. రాముడి మీద భక్తితో చాలామంది తమ సొంత డబ్బులు ఖర్చు పెట్టి ఆదివారం సీతారాముల వారి కల్యాణాన్ని నిర్వహిస్తున్నారని, ఎక్కడైతే సీతారాముల కళ్యాణం జరుగుతుందో అక్కడ కిషన్ రెడ్డి మోడీ ఫోటోలను, ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ధర్మం పేరు చెప్పి హిందువుల ఓట్లు వేయించుకుంటున్నాడని ఆయన ఆరోపించారు. స్వార్థ రాజకీయాల కోసం కిషన్ రెడ్డి శ్రీరాముడి పేరును వాడుకుంటున్నాడని, ఇది ఎంత మాత్రం మంచిది కాదని ఆయన పేర్కొన్నారు. హిందూ సమాజానికి కిషన్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ నేతల రేషన్ పంపిణీని ఖండించిన బిజెపి



**వలిగొండ, ఏప్రిల్ 5(నిఘా న్యూస్):** వలిగొండ మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభోత్సవాలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వలిగొండ బిజెపి మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ అన్నారు. శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారులు చేయవలసిన ప్రారంభత్సవాలు కార్యకర్తలు చేయటం ఏమిటని ఆయన ప్రశ్నించారు.వెంటనే జిల్లా కలెక్టర్ వారిపై చర్య తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. అలాగే ప్రజా పంపిణీ రేషన్ బియ్యం కేంద్ర ప్రభుత్వం బరిస్తున్నందున అన్ని గ్రామాలలో ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. పార్లమెంట్లో ఆమోదింపబడ్డ వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లు పేద ముస్లింలకు ఎంతో ఉపయోగపడుతుందని అనేకమంది భూకబ్జా కోర్ల వద్ద ఉన్నటువంటి భూములు పరిరక్షించబడతాయని సుపరిపాలనకు నరేంద్ర మోడీ పాలన పారదర్శకతకు ఈ వక్ బోర్డ్ సవరణ ఒక ఉదాహరణ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏలే చంద్రశేఖర్, కొప్పుల యాదవ రెడ్డి, కందుల తానేష్, లోడ లింగస్వామి, మంద నరసింహ, మారోజు అనిల్ కుమార్, ఎలిమినేటి వెంకటేశం, మందుల నాగరాజు, ఎదురు గట్ల వెంకటేశం, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కమిషన్ల కోసం.. శ్రీవారి నిధులను దోపిడీ చేశారు

- తిరుపతి అభివృద్ధిపై వైసీపీ నేతల పగటి డ్రామాలు
- తిరుపతిని అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీనే
- రాష్ట్ర యాదవ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్




**తిరుపతి, ఏప్రిల్ 5(నిఘా న్యూస్):** గత వైసిపి హాయంలో టిడిఆర్ బాండ్ల జారీలో జరిగిన తీరుపై నగరపాలక సంస్థ కమిషనర్ సమావేశాన్ని ఏర్పాటు చేస్తే భూ బాధితులు తమ సమస్యలతో అధికారులు ముందు ఏ కరువు పెడుతుంటే ఇందుకు కారణమైన వారు పగటిపూట డ్రామాలు వేసుకొని ప్రజల దృష్టిని మరచాలని చూడటం అత్యంత బాధాకరమని రాష్ట్ర యాదవ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ అన్నారు. శనివారం స్థానిక తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తన పదవి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని, ర్యాలీని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. తిరుపతి నగరాన్ని ఎంతో దూర దృష్టితో ఆలోచించి అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీ అని, గత వైసిపి హాయంలో ప్రజలకు రాష్ట్రవ్యాప్తంగా నరకాన్ని చూపించాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషన్ల కోసం కక్కుర్తి పడి శ్రీవారి నిధులను దోచుకోవడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. తిరుపతికి పచ్చదనాన్ని అందిస్తున్న చెట్లను డబుల్ డెక్కర్ బస్సులు తీసుకువచ్చి నాశనం చేశారన్నారు. మాస్టర్ ప్లాన్ రోడ్ల నాణ్యత పై విచారణ జరుగుతుందన్నారు. వీధి నాటకాలతో ప్రజలు హర్షించరని, తమ పాలనలో లోటుపాట్లు ఉంటే తమకు తెలపాలని సూచించారు. 320 కోట్ల తుడా నిధులు ఏం చేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బలహీనవర్గాలకు సబ్సిడీ రుణాలు అందిస్తున్నామని, అబద్ధాలు చెప్పి నాటకాలు చేస్తున్నవారికి ఇప్పటికే ప్రజలు తమ ఓటుతో బుద్ధి చెప్పారన్నారు. డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ మాట్లాడుతూ శ్రీవారి దర్శనాలపై భూమన కరుణాకర్ రెడ్డి చర్చకు రావాలన్నారు. కొంతమంది కార్పొరేటర్లు వందల కోట్లకు ఎలా పడగలెత్తారో చర్చకు రావాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, కట్టా జయరాం యాదవ్, హేమంత్ యాదవ్, సుబ్బు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com